

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 30 అక్టోబర్ 2024 | 13 పేజీలు




## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే
# విజయవంతంగా నిర్వహించాలి

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల (మిగతా 2లో)



## విద్యుదఘాతంతో చెలరేగిన మంటలు...
# తల్లి, కూతురు ఆహుతి

- మృతి చెందిన పెంపుడు జంతువులు
- రాంనగర్‌లో విషాదం
- విచారణ చేపట్టిన గోదావరిఖని ఏసీపీ రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**





రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్‌లో సోమవారం రాత్రి విద్యుత్ ఘాతంతో చెలరేగిన మంటల్లో తల్లి, కూతురు మృతి చెందిన సంఘటన తో ఈ ప్రాంతంలో విషాదం నెలకొంది. సెంటినరీ కాలనీ లోని ఒక బిర్యాని సెంటర్ లో పని చేసే కల్వల పోచమ్మ (60), గడ్డం.కొమురమ్మ (45) లు ఈ సంఘటనలో కాలిపోయి మృతి చెందారు. వీరితో పాటు కొమరమ్మ భర్త కనకయ్య గత 25 రోజుల క్రితం రామ్ నగర్ లో పంది శివమ్మ-భాస్కర్ రేకుల ఇంటిలో అద్దెకు దిగారు. ఈ ఇంటిలో రాత్రివేళ ఒకసారి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో,అక్కడే ఉన్న కూలర్, (మిగతా 2లో)



## వైద్యుల నిర్లక్ష్యానికి
# చిన్నారి మృతి

### హాస్పిటల్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

**సూర్య జమ్మికుంట**

పిల్లల వైద్యుని నిర్లక్ష్యం వల్ల తమ కొడుకు మృతి చెందాడని జమ్మికుంట పట్టణంలోని ఆస్పత్రి ముందు తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. వారు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన సూరం నరేష్ స్నేహ దంపతుల 11 నెలల బాబు. అయాన్ అస్వస్థకు గురికాగా రెండు రోజుల క్రితం జమ్మికుంట పట్టణంలోని వాత్సల్య పిల్లల హాస్పిటల్‌కు వైద్యం కోసం తీసుకొని వచ్చారు. సోమవారం అర్ధరాత్రి హాస్పిటల్ లో ఉండగా బాబు పరిస్థితి విషమంగా మారింది. పిల్లవాడి పరిస్థితిని ఆసుపత్రి వైద్యుడు దేవేందర్ రెడ్డికి (మిగతా 2లో)



## గల్ఫ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం
# అండగా నిలుస్తుంది

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- గల్ఫ్ బాధిత కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేత



**సూర్య తిమ్మాపూర్**

గల్ఫ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గల్ఫ్ బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ఎక్స్‌గ్రేషియాను కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాధిత కుటుంబానికి అందజేశారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న తెలంగాణ కార్మికులు అక్కడ ఏ కారణం తోనైనా మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. డిసెంబర్ 7 2023 నుంచి ఈ ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొంటూ, దీనికి సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. ఉపాధి కోసం సౌదీ అరేబియా (మిగతా 2లో)

## పక్కా ప్రణాళికతో
# ఇంటింటి సర్వే

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కుటుంబాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక, విద్య, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనికి తగిన విధంగా (మిగతా 2లో)



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజి తరువాయి)

మంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లు ప్రపుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్డీఓ శ్రీధర్, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, సి పి ఓ కొమురయ్య, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదఘాతంతో చెలరేగిన మంటలు...

# తల్లి,కూతురు ఆహుతి

(మొదటి పేజి తరువాయి)

ఇతర వస్తువులు, బట్టలు అంటుకున్నాయి. ఇరుకు గది కావడం, దర్వాజకు అడ్డంగా కూలర్ ఉండడంతో వీరు బయటకు వచ్చే దారి లేకపోవడంతో పాటు చేలరేగిన మంటల్లో నుంచి వచ్చిన పొగతో ఇబ్బంది పడి, ఆ మంటల్లో ఇరుక్కుని మృతి చెంది ఉంటారని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంథని సీఐ బొల్లంపల్లి రాజు, రామగిరి ఎస్.ఐ పెట్టం చంద్రకుమార్ ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ సంఘటనలో పెంపుడు కుక్క, కోడి మృతి చెందాయి. ఇరుకు గదిలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలితే భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉండేది. కల్వచర్ల బ్రాందీ షాప్ లో పనిచేసే కొమురమ్మ భర్త కనకయ్య రాత్రివేళ ఇంటికి రావడంతో ఈ విషయం బయటపడింది. విద్యుత్ ఏ.ఈ కోరండ్ల.మహేందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ కుమ్మరి కుంట సతీష్, లైన్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, లైన్ మెన్ లు బండారి శివ కుమార్, ఆకుల శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్ మెన్ లు తిప్పరిశెట్టి రమేష్, ఈశ్వర రోజు ప్రభాకర్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ ఘాతం తో కూలర్ ఇతర వస్తువులు కాలిపోయినట్లు నిర్ధారించారు.

### అసాధారణ సంఘటన పై విచారణ

**- ఏసీపీ మడత రమేష్**

రాంనగర్ లో విద్యుత్ ఘాతం తో చెలరేగిన మంటల్లో తల్లి,కూతురు మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణ కు వచ్చామని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. మంథని సీఐ బి.రాజు, ఎస్.ఐ పెట్టం.చంద్ర కుమార్ తో కలిసి వివరాలు వెల్లడించారు. తల్లి కూతుర్లు పోచమ్మ, కొమరమ్మ తో పాటు ఒక పెంపుడు కుక్క, కోడి మృతి చెందాయి అన్నారు. పోస్టుమార్టం అనంతరం పూర్తిగా వివరాలు అందిస్తామని తెలిపారు.



# ఖైదీలలో సత్ప్రవర్తనను పెంపొందించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి - జిల్లా కారాగారం సందర్శించిన కలెక్టర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జైలు జీవితం గడుపుతున్న వారిలో మానసిక ఆందోళనను దూరం చేస్తూ, వారిలో సత్ప్రవర్తనను పెంపొందించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా కేంద్రంలోని కారాగారాన్ని మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పది స్మార్ట్ టీవీలను జైలుసూపరిటెండెంట్ కె.శ్రీనివాస్ కు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జైలులోని ఖైదీల బ్యారక్ లు తిరుగుతూ వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసు కున్నారు. కిచెన్, క్యాంటీన్, ఖైదీలు స్వయంఉపాధి పొందే ఫ్యాక్టరీ, టైలరింగ్ రూములను, టెలిఫోన్ రూమ్, లైబ్రరీ, హాస్పిటల్ బ్యారక్ పరిశీలించి జైలులో ఖైదీలకు అందిస్తున్న భోజనం వివరాలను తెలుసుకున్నారు .స్టోర్ రూమ్ వెళ్లి సరుకుల నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ బ్యారక్‌లో టీవీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అండర్ ట్రయల్ ముదాయిలు, ఖైదీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, జైలు నిబంధలకు అనుగుణంగా అన్ని వసతి, సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఖైదీల్లో మార్పు వచ్చేందుకు జైలు వాతావరణం దోహదపడాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా జైలర్లు పి శ్రీనివాస్, రమేష్, డిప్యూటీ జైలర్లు ఎ. శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## గల్ఫ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది

(మొదటి పేజి తరువాయి)

వెళ్లిన కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య జూన్ 27, 2024 రోజున మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు ఈ మేరకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో పులి అంజయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల ఎక్స్గ్రేషన్ మంజూరు చేసింది. దీంతో అంజయ్య భార్య పులి రేణుకకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్లో మంగళవారం రాత్రి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మడమ తిప్పదని, మాట మీద ఉండే ప్రభుత్వం అని నిరూపించుకున్నదని పేర్కొన్నారు. గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వెల్లడించారు. గల్ఫ్ కార్మికులు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

## వైద్యుల నిర్లక్ష్యానికి చిన్నారి మృతి

(మొదటి పేజి తరువాయి)

పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ సకాలంలో వచ్చి వైద్యం చేయలేదు వైద్యుని నిర్లక్ష్యం వల్లనే తన బాబు పరిస్థితి విషమంగా మారిందని చాలాసేపటి తర్వాత వచ్చిన వైద్యుడు బాబును గమనించి సీరియస్ కండిషన్ ఉన్నదని చిన్నారిని హనుమకొండకు కు తీసుకు వెళ్ళమని చెప్పాడు తల్లిదండ్రులు హుటాహుటిన హనుమకొండలోని అమృత హాస్పిటల్ కు తీసుకువెళ్లగా అప్పటికే పిల్లాడు మృతి చెందినట్లు అక్కడ వైద్యులు ధ్రువీకరించారు డాక్టర్ దేవేందర్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే తమ బాబు మృతి చెందాడని హాస్పిటల్ వద్ద బంధువులతో ఆందోళన దిగారు. సకాలంలో స్పందించి వైద్యుడు చికిత్స అందించినట్లయితే తన బాబు మరణించేవాడు కాదని, ఆవేదన వ్యక్తం చేశారు నాలుగు రోజుల తర్వాత తన పుట్టినరోజు ఉందని ఆ వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి సిద్ధమవుతున్న సమయంలోనే కుమారుడు కానరాని లోకాలకు పోవడం పట్ల తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సమాచారం తెలుసుకున్న పట్టణ సిఐ వరగంటి రవి హాస్పిటల్ కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పక్కా ప్రణాళికతో ఇంటింటి సర్వే

(మొదటి పేజి తరువాయి)

జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యుమరేటర్ ను ఎంపిక చేయాలని, ఎన్యుమరేటర్ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని, ఇంటింటి సర్వే నిర్వహించేందుకు వారికి అవసరమైన పరికరాలు రూట్ మ్యాప్ మొదలగు సహాయ సహకారాలు అందజేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కుటుంబాల ఆర్థిక సామాజిక విద్యా స్థితిగతుల వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మొక్కల పంపిణీ

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండలంలోని, కాసింపేట రైతు వేదికలో అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ వారు నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సైంటిస్ట్ విజయ భాస్కర్, ఆగ్రోనామిస్ట్ సైంటిస్ట్ మధుకర్ రెడ్డి, ఏఓ పద్మ, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, %ూజుూ% అనూష, ఖాసీంపేట్, పారువెల్లా గ్రామ రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్ సార్ మాట్లాడుతూ మొక్కజొన్న పరిశోధనా కేంద్రం వారు, 250 ఎకరాల మొక్కజొన్న విస్తీర్ణం గల గ్రామాలను ఎంచుకొని,రైతులకు ఎకరానికి ఎనిమిది కేజీల మొక్కజొన్న విత్తనాలను, రెండు రకాల కలుపు మందులను ఇవ్వడం జరిగింది. రైతులకు కలుపు మందు పైన, పురుగుమందుల మీద అవగాహన కల్పించారు.రైతులకి విత్తన శుద్ధి చేసుకోవాలని మరియు కత్తెర పురుగు నివారణకు ఎటువంటి చర్యలు పాటించాలి.అధిక దిగుబడి ఎలా సాధించాలి,ఎరువుల యాజమాన్యం, నీటిపారకం గురించి వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో PACs డైరెక్టర్ గంప వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బద్దం సంపత్ రెడ్డి పాల్గొన్నారు.



# 2020 నూతన విద్య విధన పథకం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలి

## - ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రైవేటు విద్య సంస్థ ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వ డిమాండ్ SFI రిలే దీక్ష కార్యక్రమం పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఫీజు రియింబర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వని డిమాండ్ చేసారు.యాదగిరి శేఖర్ రావు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ , నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ 2020 నూతన విద్య విధన పథకం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలి లేకుంటే న్యాయ పోరాటం చేస్తాం అని ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.అనంతరం కరీంనగర్ నగరలో పలు విద్యాసంస్థలులో యాజమాన్యంతో, ఉపాధ్యాయులతో సమావేశాలలో పాల్గొన్నా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు,కొంతమంది డిగ్రీ ఉండి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు గురించి సరైన అవగాహన లేక నాకు గతంలోనే ఓటు ఉంది.అది పని చేస్తుంది అని అనుకుంటున్నారు. గతంలో ఉన్న ఓటు కూడా ఇప్పుడు రద్దయి ఉంటుందనే విషయం, అది ఇప్పుడు ఓటు వెయ్యడానికి పనికి రాదనే సంగతి చాలా మందికి తెలియడం లేదని వివరించారు. కాబట్టి అందరూ కొత్తగా మళ్లీ నమోదు చేసుకోవాలని తెలియజేశారు.కరీంనగర్ జిల్లా లోని ప్రతి ఉపాధ్యాయులకు కూడా ఓటర్ నమోదు యొక్క ఆవశ్యకతను తెలుసుకోవాలి.



అదే విధంగా ఏ విధంగా ఓటర్ నమోదు చేసుకోవాలో కూడా తెలుసుకోవాలి ఓటు యొక్క ప్రాధాన్యతని గుర్తించాలని వివరించారు. మీ అందరికి కూడా నా వాయిస్ ఏంటంటే నన్ను మీరందరూ ఓటు వేసి, ఆశీర్వదించి, ఎమ్మెల్సీ గా గెలిపించి పెద్దల సభకి పంపించినట్లయితే నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ సత్వర నియామకాలు, చేపడతానని హామీ ఇస్తున్నాను. జాబ్ కార్డు కానీ, TGPSC దగ్గర గొడవగాని ఇట్లాంటి అన్ని విషయాల పట్ల అవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.గ్రామ గ్రామాన అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఎందుకంటే ఎంతోమంది పేద విద్యార్థులు విద్యా ఉద్యోగాల కోసం పోటీపరీక్షలకు ప్రిపేర్ అవవలసిన అవసరం ఉంటుంది అందరూ కూడా వేలాది రూపాయలు ఖర్చు చేసి పుస్తకాలు కొనలేరు కాబట్టి ప్రతి లైబ్రరీలో కూడా వేలాది పుస్తకాలని వారికి అందుబాటులోకి తీసుకొచ్చి ఉచితంగా చదువుకొని ఉన్నత విద్యను ఉద్యోగాన్ని పొందే విధంగా సహకరిస్తానని తెలియజేశారు.అలాగే స్టడీ సెంటర్స్ కూడా ఏర్పాటుచేసి రిసోర్స్ పర్సన్స్ ద్వారా క్లాసెస్ చెప్పించి,మంచి ఉద్యోగాలు పొందేలా నిరుద్యోగులకు సహకరిస్తానని తెలియజేశారు.ఉద్యోగులు రిటైర్ అయ్యేవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావట్లేదు వాటి పైన కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతానని తెలియజేశారు.ఆ తర్వాత అనేక విద్యాసంస్థలను, ప్రభుత్వ గురుకులాలను, మోడల్ స్కూల్ లను కలిసి అక్కడ ఉన్నటువంటి బోధన,బోధనేతర సిబ్బంది తోటి వారి సమస్యల గురించి చర్చించారు. ముఖ్యంగా ఉద్యోగస్తులకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఫీజు రీయంబర్స్మెంట్ విషయములో అనేక రకాలైన ఇబ్బందులని యాజమాన్యాలు ఎదుర్కొంటున్నాయి.అదేవిధంగా విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు అందక వారు కూడా అనేక రకాలైనటువంటి ఇబ్బందులని ఎదుర్కొంటున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తో పాటు పాల్గొన్నావా రు భూచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు , రామవరం లక్ష్మి, తేజస్ అకాడమీ సతీష్ రావు, ఢిల్లీ అకాడమీ సతీష్ రెడ్డి. %ాటఱ% నాయకులు %ంటఱ% అధ్యక్షులు శ్రీకాంత్ , రజినికాంత్, అరవింద్ఉపాధ్యాయులు, విద్యార్థి నాయకులు జిల్లా ట్రస్మా బాధ్యులు, మీడియా ప్రతినిధులు, పుర ప్రముఖులు, పట్టభద్రులు స్థానికులు వేలాది మంది పాల్గొన్నారు.

# మేం పన్నులు కట్టడం లేదా....? మా పనులు ఎందుకు చేయరు..!!

## - మున్సిపల్ నిర్లక్ష్యం పట్ల విలీన గ్రామస్తుల నిరసన

**సూర్య, హుజురాబాద్**

మేం పన్నులు కట్టడం లేదా...? మా ప్రాంతంలో సమస్యలు పరిష్కరించరా...? అంటూ విలీన గ్రామమైన బోర్నపల్లి కి చెందిన పలువురు గ్రామస్తులు ప్లకార్డులతో మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఆందోళన నిర్వహించారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో జరిగింది. సమావేశం జరుగుతుండగా బోర్నపల్లి 14,24 వార్డుకు చెందిన పలువురు గ్రామస్తులు ప్లకార్డులు చేతపట్టి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. విలీన గ్రామమైన బోర్నపల్లిలో అధికారులు కనీస సమస్యలను పరిష్కరించడం లేదని, వాయిదాలు వేస్తూ ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోవడం లేదని అన్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తీయాలని చెప్పిన, ఇతర సమస్యలు ఏవి చెప్పినా స్పందించడం లేదని అన్నారు. మంగళవారం ఉదయం చైర్ పర్సన్ గందే రాధిక కు తమ సమస్య చెప్పుకోగా ఆమె అధికారులకు సూచించగా తమ పరిధి కాదని సదరు ఆధికారి బదలిచ్చారు. దాంతో ఆగ్రహం చెందిన గ్రామస్తులు మున్సిపల్ సర్వసభ్య సమావేశంకు వచ్చి చైర్ పర్సన్ రాధిక మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య లను ఘేరావ్ చేశారు. తమ సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు, తాము పన్నులు కట్టడమే కానీ తమ మాటలు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి తాము పన్నులు కట్టమని అన్నారు. దీంతో చైర్ పర్సన్ రాధిక, కమిషనర్ సమ్మయ్య, అధికారి కిషన్ రావు లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన పనులు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా వారి పనులు పూర్తి చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతరవేణి అనిల్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం కరీంనగర్ ఉదయ నగర్ వావిలాలపల్లిలో మంగళవారం వైద్య నారాయణ ధన్వంతరి నాయి బ్రాహ్మణులు (వైద్య బ్రాహ్మణులు), కులానికి మూల పురుషుడు యొక్క జయంతి వేడుకలు నగర అధ్యక్షుడు జంపాల సంపత్ నాయీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్వీట్స్ పంపిణీ చేసినారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నుకోబడిన జంపాల సంపత్ నాయీని నగర సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నగర ప్రధాన కార్యదర్శి కంది వెంకటేష్ నాయీ నగర ఉపాధ్యక్షులు సమ్మెట శ్రీనివాస్ నాయీ, జంపాల బిక్షపతి నాయీ, కార్యదర్శులు కొండూరు శ్రీనివాస్ నాయీ,గడ్డం శ్రీనివాస్ నాయీ, ప్రచార కార్యదర్శులు ఓరుగంటి వేణు నాయీ, పయ్యావుల మహేష్ నాయీ తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# సెయింట్ జార్జ్ సి.బి.ఎస్.ఈ విద్యార్థిని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ జట్టుకి ఎంపిక

**సూర్య ,కొత్తపల్లి**




కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సి.బి.ఎస్. ఈ లోని విద్యార్థినులు కరీంనగర్ లోని ప్రైవేట్ పాఠశాల వేదికగా జరిగినటువంటి 38వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ (సబ్ జూనియర్ విభాగం)పోటీలలో పాల్గొనడం జరిగింది. ఇందులో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినటువంటి నిఖిత యాదవ్ పదవ తరగతి విద్యార్థిని రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ రాష్ట్ర స్థాయి పోటీలు నవంబర్ 2 నుండి నవంబర్ 4 తేదీ వరకు అసిఫాబాద్ లో జరగనున్నాయని వెలువరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి హ్యాండ్ బాల్ కోచ్ కవిత ని విద్యార్థులను మరియు ఎంతో సహకరించినటువంటి తల్లిదండ్రులను అభినందించారు.

# బీఆర్ఎస్ పోరాటంతోనే విద్యుత్ చార్జీల పెంపు ఉప సంహరణ

## - మాజీ ఎమ్మెల్యే సుంకె

**సూర్య, చొప్పదండి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని బిఆరెస్ పోరాటంతో ఉప సంహరించుకున్నదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పది సంవత్సరాల్లో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచని కెసిఆర్ ప్రభుత్వానికి భిన్నంగా కేవలం 10 నెలల్లోనే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వాటిని వ్యతిరేకించాలని కేటీఆర్ పిలుపు ఇచ్చారన్నారు.పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని కేటీఆర్ ఈ ఆర్ సి ని ఒప్పించగలిగారని తెలిపారు.మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క వాదనలోని సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారి అని రవిశంకర్ అన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల గొంతుకను వినిపించిన ఇలాంటి సందర్భం చారిత్రాత్మకం అన్నారు. రాష్ట్ర ప్రజల పైన అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈ ఆర్ సి ముందు ఉంచడంలో విజయం సాధించామన్నారు. పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు స్వయంగా కేటీఆర్ తో పాటు మాజీ విద్యుత్ శాఖ మంత్రి ఈ ఆర్ సి ని కలిసి ప్రజల అభిప్రాయాన్ని తెలిపారన్నారు. ప్రజల పైన భారీ విద్యుత్ భారం మోపకుండా ప్రజల పక్షాన నిలిచిన ఈ ఆర్ సి కి కూడా ఈ సందర్భంగా రవిశంకర్ ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలేకరికి పరామర్శ

**సూర్య సైదాపూర్**



:కరీంనగర్ జిల్లా సైదాపూర్ నమస్తే తెలంగాణ రిపోర్టర్ అనగోని తిరుపతి గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకు ఫ్యాక్చర్ కాగా సమాచారం తెలుసుకున్న పీఆర్పీ న్యూస్ ఛానెల్ (ఎండీ &సీఈఓ) పత్తెం రమేష్,మైత్రి రిపోర్టర్ జీడి నాగేష్,సైదాపూర్ సూర్య రిపోర్టర్ బుల్లి రంజిత్,మన తెలంగాణ రిపోర్టర్ పత్తెం శ్రీనివాస్ లు మంగళవారం వారిని పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరును తిరుపతిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నవంబర్ 3న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, హాకీ పోటీలు

**సూర్య, హుజురాబాద్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ - 14 బాల బాలికల కబడ్డీ, హాకీ టోర్నమెంట్ హుజురాబాద్ లో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, ఎస్జిఎఫ్ మండల కార్యదర్శి పిడి సొల్లు సారయ్యలు తెలిపారు. మంగళవారం హుజురాబాద్ లో వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ, హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం హాకీ, కబడ్డీ పోటీలు జరగడమే కాకుండా ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆధార్ కార్డు, స్టడీ, పుట్టిన తేదీ ధ్రువపత్రాలను తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ చిరుత శ్రీనివాస్, పిఈటి యేముల రవికుమార్ పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి కనపరచాలి

## - డాక్టర్ నరేందర్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థులు విద్యానభ్యసించే కాలంలో చదువులో మంచి పరిణితి చెందాలని, అలాగే క్రీడల పట్ల ఆసక్తి కనపరచాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఆటల్లో, చదువుల్లో రాణించగా వారిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలని, ఆటలు శారీరక, మానసిక వికాసానికి తొడ్పాడుతాయని అన్నారు. తమ ప్రతిభను చూపించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎంపికైనా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. సాఫ్ట్ బాల్ పోటీలో రాష్ట్ర స్థాయిలో మణికంఠ, అశ్విత్, జయ శ్రీ లను, కబడ్డీ క్రీడల్లో ఎంపికైన ఫర్మాన్, అశ్విత్, సంజీవని, ఖోఖో లో విగ్నేశ్, చేతన, అక్షిత, వాలీబాల్ లో కుశల్ శర్మ, గడ్డం అమిత్ వర్ధన్, వర్షిత్ విహాన్, శ్రీ నిధి, పరిణిత, లక్ష్మి ప్రసన్న, శ్రీవల్లి లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 30 అక్టోబర్ 2024


# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని అధిష్టానం గౌరవిస్తుంది

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య జగిత్యాల

కాంగ్రెసు సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలుగకుండా అధిష్టానం గుర్తిస్తుందని, ఆయనకు కష్ట కాలంలో మనం అండగా ఉంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇటీవల హత్యకు గురైన కాంగ్రెసు నాయకుడు మారు గంగారెడ్డి సంతపసభ మంగళవారం జగిత్యాలలో నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనగా లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో10 ఏండ్లు రాచరిక పాలన సాగించారని విమర్శించారు. కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టిన భరించమని తెలపారు. కొత్తగా చేరివారికి కాకుండా పాత కార్యకర్తలకు గుర్తింపును ఇచ్చేవిధంగా నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించేవిధంగా సీఎం, పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకుపోతానని లక్ష్మణ్ కుమార్ స్పష్టంచేశారు.జీవన్ రెడ్డి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, మారు



గంగారెడ్డి లాంటి సీనియర్ నాయకుడు చనిపోతే ఎమ్మెల్సీ కుటుంబ సభ్యుడిని కోల్పోయినట్టు భాధపడ్డారని అటువంటి నాయకుడు మనకు దొరకడం అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. గంగారెడ్డి హత్య పట్ల జీవన్ రెడ్డి బాధతో ఉన్నారని ఆయన బాధను అధిష్టానం అర్థం చేసుకుందని, తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. మాములు కార్యకర్తలుగా ఉన్న నేను, చొప్పదండీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లను జీవన్ రెడ్డి ఈ స్థాయిలో నిలిపారని కొనియాడారు. అధిష్టానంతో కోట్లాడి మాకు టిక్కెట్లు ఇప్పించారని జీవన్ రెడ్డి ఆశీర్వాదంతో మేము ఇంత ఉన్నతపదవిలో ఉన్నామని ఆయనకు రుణపడి ఉంటామని తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ముఖ్య మంత్రిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కార్యకర్తల కోసం పరితపించే నాయకుడు జీవన్ రెడ్డి అని అన్నారు. జీవన్ రెడ్డి ఒంటరి కాదు రాష్ట్రంలోని లక్షలాది మంది కాంగ్రెసు కార్యకర్తలు అండగా ఉన్నారని పేర్కొన్నారు. 1996ఉప ఎన్నికల్లో అప్పటి సీఎం చంద్రబాబు జీవన్ రెడ్డి ని ఓడించాలని ఎన్నికుట్రలు పన్నిన ఓటర్లు నాయకుడిని చూసి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు. జగిత్యాల కాంగ్రెసు కు కంచుకోట అంటూ జీవన్ రెడ్డి మనకు నాయకుడు కావడం అదృష్టమని చెప్పారు. నేను ఎమ్మెల్యే అయ్యానంటే అది జీవన్ రెడ్డి చలవేనని, అధిష్టానంతో కొట్లాడి టిక్కెట ఇప్పించి గెలిపించారని పేర్కొన్నారు.జీవన్ రెడ్డికి గౌరవప్రదమైన పదవి వస్తుందని, వచ్చే వరకు మనం నిద్రపోవద్దని సత్యం కార్యకర్తను కోరారు. కార్యక్రమంలో నాయకులు కొత్తమోహన్,బండ శంకర్, విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, శోభారాణి, అనిత, నందయ్య,కొండ్రరాం చంద్రారెడ్డి, ఎల్లారెడ్డి, జితేందర్, జున్ను రాజేందర్, దుర్గయ్య, నక్క జీవన్, వేముల సుభాష్, మన్సూర్, రాంచం ద్రారెడ్డి, మునిందర్ రెడ్డి, గంగాధర్, గోళ్ల తిరుపతి, చిట్ల లత, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ దివాలి శుభ్ దివాలి

సూర్య-కోరుట్ల



మునిసిపల్ కమిషనర్ ఆదేశాల ప్రకారం మంగళవారం కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాలి శుభ్ దివాలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో బాగంగా శివ దుర్గ సమాఖ్యలోనీ సభ్యులు తయారు చేసిన మట్టి పాత్రలతో స్టాల్ ఏర్పాటు చెయ్యటం జరిగింది. మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ దీపావళి రోజు ప్రకృతికి హాని కలగకుండా ఉండే విధంగా మట్టి పాత్ర లోనే దీపాలు వెలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరా న్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సి ఓ లు సంధ్య, గంగరాణి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వివేకానద యూత్ ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలు

సూర్య ఎండపల్లి



ఎండపల్లి మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణ కులదైవం ధన్వంతరి జయంతి వేడుకలు వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ధన్వంతరి భగవానుడు ఆయుర్వేద ఔషధం యొక్క దేవుడు, ఆయన తన చేతిపై అమృత కలశం ఆయుర్వేద గ్రంథంతో ఉద్భవించాడు, పురాణాలు వేదాలు ధన్వంతరిని దేవతల వైద్యుడిగా వర్ణించాయని అన్నారు. ధన్వంతరి జయంతిని జాతీయ ఆయుర్వేద దినోత్సవం గా ప్రతి సంవత్సరం ధన త్రయోదశి రోజున జరుపుకుంటారని అన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నగేష్ తిరుపతి,రవి, ప్రశాంత్,రాజేందర్,రవి, కిరణ్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

సూర్య జగిత్యాల



జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన రాజయ్యకి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 31 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం అందజేశారు. వారివెంట నాయకులు గుంటి రవి, భూపెల్లి శ్రీనివాస్ ఉన్నారు.

## జగిత్యాల డిఎస్పిని సన్మానించిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు

సూర్య జగిత్యాల అర్బన్



జగిత్యాల డిఎస్పి కార్యాలయంలో మంగళవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట అవార్డుకు అర్హులైన డిఎస్పీ రఘు చందన్‌నీ కలిసి పుష్ప గుచ్ఛము, శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అత్యున్నతమైన అవార్డును జగిత్యాల జిల్లా కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నా డీఎస్పీకి రావడం జగిత్యాల వాసులందరికీ ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా వీరు డిఎస్పిగా జగిత్యాల వచ్చినప్పటి నుండి లా,ఆర్డర్ చాలా చక్కగా పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వేణుగోపాల్ , ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు నల్లా శ్యామ్, నక్క విజయ్ కుమార్, కాళ్ల సత్తయ్య, కాంపల్లి గంగాధర్, దూలూరి వంశీ పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - వైద్యాధికారి హేమలత

సూర్య పెగడపల్లి

పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి హేమలత అన్నారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. సందర్భంగా పశువులకు కృత్రిమ గర్భాదారణ, గర్భ నిర్ధారణ పరీక్ష, గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి, గాలికుంటు వ్యాధులకు టీకాలు వేసి నటన నివారణకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకొని పాడి పశువుల అభివృద్ధిలో తోడ్పడాలని వైద్యాధికారి హేమలత అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సూపర్వైజర్ ఎండి షాదుల్లా, విఏ ఎస్డి మతిన్, ఎస్ వినీత్ గోపాల మిత్రలు ఎండి జానీ పాషా శంకరయ్య తిరుపతి, నరసయ్య, శ్రీకాంత్, ఓదవ్వ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలు అందజేత

సూర్య కోరుట్ల టౌన్



కోరుట్ల డిపో గ్యారేజ్‌లో మంగళవారం అత్యధిక ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లకు ప్రగతి చక్రం పురస్కారాలను మరియు క్యాష్ అవార్డులను డిపో మేనేజర్ మనోహర్ అందజేశారు.ఈ అవార్డు గ్రహీతలను ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కూడా తమదైన శైలిలో అత్యధిక ప్రతిభ కనబరిచి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ గంగారం,ఫైనాన్షియల్ డిప్యూటీ సూపర్డెంట్ బాబు,ట్రాఫిక్ సూపర్డెంట్ వర్జిలాల్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మెన్ ఖాన్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, ట్రాఫిక్ మరియు గ్యారేజ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

సూర్య వెల్గటూర్



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు ను ఆలయ ఇన్స్పెక్టర్ ఎం రాజ మౌళి ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టినట్లు ఆలయ ఈఓ కాంత రెడ్డి తెలిపారు.ఈ క్రమంలో దాదాపుగా ఎనిమిది నెలలకు సంబందించిన హుండీ లెక్కించగా స్వామి వారికీ రూ. 3లక్షల 16వేల 519 రూపాయలు సమాకూరినట్లు ఈ ఓ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, సిబ్బంది, సత్యసాయి సేవ సమితి మహిళా బృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సూర్య-కోరుట్ల



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏకిన్ పూర్ పరిధిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఏకిన్ పూర్, అయ్యప్ప గుట్ట ప్రాంతంలో మంగళవారం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘ అధ్య క్షులు సింగిరెడ్డి నర్సారెడ్డి, సంఘ ఉపా ధ్యక్షులుచేపూరి జీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించినారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు పుటుకపు నర్సారెడ్డి రెడ్డి, వరికంటి సాగర్, మ్యాదరి రాజం, ఎర్ర భాగ్య, సహకార శాఖ JI, AEO, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

సూర్య, రాయికల్



రాయికల్ మండలంలోని ఇటిక్యాల, తాట్లవాయి కట్కాపూర్ గ్రామాల్లో ఐకెపి మహిళ సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ ఖయ్యూం, ఏపిఎం చక్రవర్తి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతు లందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరి ధావర్ పద్మయ్య, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు లావణ్య వేణు,శ్రీనివాస్,రాజమౌళి,నాయకులు కొమ్ముల ఆది రెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి,నల్ల గంగారెడ్డి,సీసీ గంగమణి,వసుంధర గ్రామైక్య సంఘం సభ్యులు చందరాద,కమ్మరి రాధా,దండ వేణి భూమక్క, బుసనవేని లలిత, మధు రమ్య, లావణ్య,ఆయా గ్రామాల ఐకెపి సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు స్మశాన వాటిక కోసం ఎమ్మెల్యేకు వినతి

సూర్య జగిత్యాల టౌన్



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను జగిత్యాల అర్బన్ రూరల్ మండలం పాస్టర్స్, ఈవెంజలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళ వారం కలిశారు. జగిత్యాల పట్టణ, అర్బన్ మండలంలో క్రైస్తవుల స్మశాన వాటిక స్థలం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిమిత్తం భూమిని కేటాయించా లని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పం దించిన ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెల్లానని,గత ఏడాది జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో సర్వే నెంబర్ 437లో మైనార్టీలకు 10 ఎకరాల 10 గుంటల స్థలం కేటాయించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ డా.అర్. జీవరత్నం, ప్రెసిడెంట్డా.యం.బెంజిమెన్, ప్రధాన కార్యదర్శి సి హెచ్ వెస్లీ, కోశాధికారి అశోక్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ–1లో ఆఫ్ లోడింగ్ నివారించండి

## - టీబీజీకేఎస్ నాయకుల వినతి



**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ–3 ఓసీపీ–1 లో రాబోయే ఆర్జీ మెగా ఓసీపీ లో ఆఫ్ లోడింగ్ విధానం నివారించాలని టీబీజీకేఎస్ యూనియన్ ఆర్జీ–3 ఉపాధ్యక్షులు నాగేల్లి. సాంబయ్య కోరారు. ఇటీవల సెంటినరీ కాలనీకి వచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నునవతు బలరాం నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించారు.ఓసీపీ–1 ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుతున్న సింగరేణి యాజమాన్యానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, ఓసీపీ–1 ఉద్యోగులందరి తరపున కృతభివందనాలు తెలిపారు. సింగరేణిలో మొదటగా ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ లో ఉద్యోగులందరూ, అధికారులు, సూపర్వైజర్‌లు, కార్మికులు పూర్తిస్థాయిలో అంకితభావంతో పనిచేసారు. గతంలో యాజమాన్యంతో మాట్లాడి ఈ ఓసీపీ లో అప్ లోడింగ్ విదానము కొద్ది రోజులు ఆపించి, పూర్తిస్థాయిలో కంపెనీ యంత్రలు ద్వారా, కంపెనీ ఉద్యోగులు ద్వారా ఉత్పత్తి తీయడం జరిగినది. కంపెనీ యంత్రల ద్వారా ఓబి తొలగింపు సుమారు ఆఫ్ లోడింగ్ రేటుకు దగ్గరలో తీసిన సందర్భాలు ఉన్నాయి. ఈ ఓసీపీలోని ఉద్యోగులందరి పని విధానం చాలా బాగుంటుంది. అందుకు ఓసీపీ ప్రారంబమైనప్పటి నుండి మన కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకతలో కీలక భాగస్వామ్యం పోషిస్తూ ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం రికార్డులను నెలకొల్పే విధంగా ముందు ఉండేది. ఈ విధంగా పనిచేసే ఉద్యోగులలో ఈ ఒక్క ఓసీపీ నైనా ఆఫ్ లోడింగ్ లేకుండా నడపాలని మీకు ప్రత్యేకంగా విన్న వించుకుంటున్నాము. ఈ RG OCP–1 ఉద్యోగులు సింగరేణికి ఆదర్శంగా నిలిచిన సంఘటనలు చాలా ఉన్నాయి. అదే విదంగా ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఓసీపీ కార్మికులకు 50గ్రాముల సిల్వర్ కాయిన్ గుర్తింపుగా ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికుల అందరి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నాయకులు పింగిళి సంపత్ రెడ్డి, అల్లం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు ఎంపికైన బాల్తసాహిత్‌కు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

## - యువకులు సాహిత్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి - మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఇదిలాపూర్ గ్రామానికి చెందిన బాల్త సాహిత్ కుమార్ అండర్ 19 విభాగంలో శ్రీలంకలోని కొలంబోలో జరగనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ పోటీలో 20 నుంచి 29 వరకు పాల్గొననున్నారు.ఆయన శ్రీలంకలోని కొలంబోలో జరిగే అండర్ 19 డొమెస్టిక్ క్రికెట్ పోటీలలో ఆడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన బాల్తసాహిత్ కుమార్‌కు ఖర్చుల నిమిత్తం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పందించి రూపాయలు 10,000 నగదు ఆర్థిక సహాయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ గోపిగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మంగళవారం మండల కేంద్రంలో



బాల్తసాహిత్ కుమార్ తండ్రి బాల్త రవికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ సాహిత్ కుమార్ అండర్ 19లో తమ నైపుణ్యత ప్రదర్శించి భారత క్రికెట్ జట్టుకు అతి త్వరలో ఎంపిక కావాలని ఆకాంక్షించారు. యువకులు సాహిత్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. యువకులు పట్టుదల, ఏకాగ్రతతో ఆటలతోపాటు చదువులో రాణించి ఉన్నత స్థానాల్లో స్థిరపడే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సాయికుమార్ తండ్రి రవి ఎమ్మెల్యే విజయ రమణారావుకు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌కు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేనసదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మున్నీర్, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, నాయకులు ఎండి రహీం ఖాన్, నేదురు రమేష్, బొడ్డు పెల్లి సాయి పాల్గొన్నారు.

# మంథనిలో మజారుద్దీన్ స్మారక క్రీడాపోటీలు

**సూర్య మంథని**




మంథని మున్సిపాలిటీ పరిధిలో మజారుద్దీన్ స్మారక క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి పేర్కొన్నారు. మంగళవారం మంథనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 11 నుండి 13 వరకు మంథని ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో పోటీలు నిర్వహిస్తున్నామని, హై స్కూల్ నుండి డిగ్రీ విద్యార్థులు బాలికలకు కోకో, రన్నింగ్ పోటీలు, బాలురకు కబడ్డీ, రన్నింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. సీనియర్ సిటిజన్స్ కు స్పీడ్ వర్క్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలో పాల్గొనదలచిన వారు నవంబర్ 5లోగా ఎంట్రీలను మంథని విద్యార్థి యువత పేరున పంపాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు సయ్యద్ సిరాజుద్దీన్, రావికంటి సుభాష్ లు పాల్గొన్నారు. వివరాలకు 9347590795 సంప్రదించాలన్నారు.

# పెద్దపల్లి అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డి.వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా డి.వేణు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన బదిలీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తున్న డి.వేణును పెద్దపెల్లి జిల్లాకు బదిలీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్షను అదనపు కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# మంథని మహాలక్ష్మి దేవాలయంలో ధనలక్ష్మి పూజ

**సూర్య మంథని**



దీపావళి పండుగను పురస్కరించుకొని మంథనిలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం ఉదయం 10 గంటలకు వేదోక్తంగా శ్రీ ధనలక్ష్మి పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ మంగళవారం తెలిపారు. ధనలక్ష్మి పూజ లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు 100. రూపాయలు చెల్లించి ఆలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పూజలో పేర్లు నమోదు చేసుకున్న భక్తుల గోత్రనామాలతో ఆశీర్వచనంతోపాటు అమ్మవారి ప్రసాదాలను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# అక్రమార్కులపై విచారణ చేపట్టాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మున్సిపల్ పరిదిలో చికెన్ దుకాణాల నుండి వ్యర్థాల సేకరణ కోసం నిర్వహించిన టెండర్లలో అక్రమాలపై విచారణ జరిపించాలని పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాదిగ శక్తి వ్యవస్థాపక అద్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీతో కలిసి మీడియాతో మాట్లాడుతూ చికెన్ వ్యర్థాల సేకరణ టెండర్‌లో ఎక్కువ కోడ్ చేసిన వారికి కాకుండా తక్కువ కోడ్ చేసిన గుత్తేదారుకు హక్కులు ఎలా కట్టబెట్టారని నిలదీశారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించాలని కోరారు. అక్రమాలకు పాల్పడిన కమీషనర్, ఏఈలపై చర్యలు తీసుకుని తిరిగి టెండర్లు నిర్వహించాలని కోరారు.

# సింగరేణిలో అవినీతికి ఆస్కారం లేదు

## - మెడికల్ సూపరెండేట్ డా.వర్ధినేని

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థను పూర్తి అవినీతి రహితంగా, అక్రమాలకు తావు లేకుండా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీలతో పనిచేయాలని సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వర్ధినేని కళ్యాణ చక్రవర్తి అన్నారు. సెంటినరీ కాలనీ డిస్పెన్సరీలో మంగళవారం విజిలెన్స్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తమ దృష్టికి వచ్చిన అక్రమాలపై విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని కోరారు. విజిలెన్స్ వారోత్సవాల ప్రతిజ్ఞ చేశారు.. సింగరేణి సంస్థ ఉత్పత్తిలో, సంక్షేమంలో దేశంలోనే ఆదర్శప్రాయంగా ఉంటోందని, అదేవిధంగా నీతి నిజాయితీలో కూడా ఆదర్శవంత కంపెనీగా దీనిని నిలపాలని కోరారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగ నియామక ప్రక్రియలో పారదర్శకత కోసం పూర్తి చర్యలు చేపట్టారని అన్నారు.సింగరేణి ఉద్యోగులు కూడా అవినీతి నిర్మూలనలో, అక్రమాలను అరికట్టడంలో తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రములో డాక్టర్. కృపాకర్, దుబ్బాక.జ్యోతిరెడ్డి, ఎలిగేటి తిరుపతి, ఎస్. తిరుపతి, ఐరెడ్డి మధు, సాయి, లహరి, రాణి, సింధు, నాగరాజు, వంశీ, లెనిన్ పాల్గున్నారు.

# దహన సంస్కారాల కొరకు రూ. 25వేల విరాళం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్‌లో ప్రమాదవశాత్తు విద్యుత్ గాథంతో ఇద్దరు మహిళలు కాలిపోయి మృతి చెందగా వారి దహన సంస్కారాలకు కాంగ్రెస్ నాయకులు రూ.25 వేలు విరాళం అందించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అవినాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్,టౌన్ ప్రెసిడెంట్ కాటం సత్యం, ఎస్.సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం,సీనియర్ నాయకులు రాంచందర్,గ్రామ శాఖ అధ్యక్షులు కొండు అంజయ్య, కుంట చక్రవర్తి ,రాజ్ కుమార్, సైకిల్ టెక్స్ సమ్మయ్య, బోగ ప్రకాష్, బంక్ మల్లేష్ గౌడ్,ఆరెల్లి మహేందర్, సంతోష్, గాజుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరెస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన సదస్సు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మదర్ థెరెస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అను అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా రిసోర్స్ పర్సన్ మహమ్మద్ కాజా మాట్లాడుతూ భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించి వాటికి సంబంధించిన మెలకువలను విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ నవత టాస్క్ టీం వారికి మరియు స్వేచ్ఛ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతినిత్యం వివిధ నూతన ఆవిష్కరణలపై సమావేశాలు సదస్సులు నిర్వహించుతూ విద్యార్థులను చైతన్య పరచుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు మరియు వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదంలో సింగరేణి రిటైర్డ్ కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని నర్సరీ వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తోట వీరయ్య గౌడ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనంపై మూలమలుపు తిరుగుతుండగా, మరో ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చిన అడ్రియాల గని కార్మికుడు ఈ వాహనము ఢీకొట్టాడు. దీంతో వీరయ్య కాలు నుజ్జు నుజ్జు అయింది. చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో 10 లక్షల 79 వేల 58 మంది ఓటర్ల వివరాలతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ జిల్లా పరిధిలో గల 26-కరీంనగర్, 27-చొప్పదండి (SC), 30-మాన కొండూర్ (SC),31-హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రజల వివరాలతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేశామని, 26-కరీంనగర్ నియోజకవర్గంలో మొత్తం 3,66,646 మంది ఓటర్లు, 27-చొప్పదండి (SC) నియోజకవర్గం లో మొత్తం 2,34,501 మంది ఓటర్లు, 30-మానకొండూర్ (SC)



నియోజకవర్గం లో మొత్తం 2,26,567 మంది ఓటర్లు,31-హుజురాబాద్ నియోజకవర్గం లో మొత్తం 2,51,344 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.మన జిల్లాలో మొత్తం 5,28,823 మంది పురుషులు, 5,50,174 మంది స్త్రీలు, 61 మంది ఇతరులు ఓటర్లుగా ఉన్నారని, మరో 588 పురుషులు, 30 మహిళలు సర్వీస్ ఓటర్లు గా ఉన్నారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రజలు తమ పేర్లను డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో చెక్ చేసుకోవాలని, లేని పక్షంలో నవంబర్ 29 లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 9, 10 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రత్యేక క్యాంపు లను సైతం ఏర్పాటు చేస్తామని, వీటిని విని యోగించుకుని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆరోగ్యకరమైన రుచికి సరదా

**సూర్య కరీంనగర్ టౌన్**

అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆకర్షణీయమైన అనుభవాత్మక అధ్యయన సెషన్‌లో Jr KG విద్యార్థులు పండ్లు, కూరగాయల ప్రపంచాన్ని అన్వేషించారు. ఈ కార్యక్రమం, వివిధ రకాల పండ్ల మరియు కూరగాయల జ్ఞానాన్ని, వాటి పోషక విలువలను మరియు వాటిని రుచికరంగా అనుభవించడానికి వివిధ మార్గాలను అర్థం చేసు కోవడాన్ని పెంచడమే లక్ష్యంగా ఉంచుకుంది. ఉపాధ్యాయుల మార్గదర్శకతలో, పిల్లలు రంగు రంగుల పండ్ల సలాడ్‌ను కోయడం మరియు కలపడం ద్వారా చేతిపనితనం అనుభవంలో పాల్గొన్నారు.ఈ సెషన్ వివిధ రకాల పండ్లు, కూరగాయల గురించి ఇంటరాక్టివ్ చర్చతో ప్రారంభమైంది, వాటి ప్రయోజనాలను ప్రత్యేకంగా వివరిస్తూవిటమిన్లు, ఖనిజ



లవణాలు, ఫైబర్ వంటి వాటిని హైలైట్ చేసింది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో, అలాగే వివిధ రకాల పండ్లు, కూరగా యలను తీసుకోవడం వారి ఆరోగ్యానికి ఎంత మంచిదో విద్యార్థులు నేర్చుకున్నారు.పిల్లల కోసం తగిన ఉపకరణాలతో, పిల్లలు బాణానాలు, ఆపిల్స్, మెలన్స్ బెరీస్ వంటి పండ్లను కోయడం చూసి చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు, వీటివల్ల మంచి మోటార్ నైపుణ్యాలను అభివృద్ధి చేసు కుంటూనే ఆనందంగా సలాడ్ తయారీని పూర్తిచేశారు. తాము కలిపిన పదార్థాలు మిళితం చేస్తూ, వారు జట్టు చైతన్యాన్ని ,సంభాషణను సాధన చేసి, రుచులు మరియు టెక్స్చర్ల గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్ర మం ముగిసే నాటికి, విద్యార్థులు రుచికరమైన పండ్ల సలాడ్‌ను మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలపై మరింత అభిరుచిని కూడా పెంచు కున్నారు. "ఈ అనుభవాత్మక అధ్యయన పద్ధతి పోషక విద్యను తక్కువ సమయంలోనే ఆచర ణాత్మక నైపుణ్యాలతో మిళితం చేయడం ద్వారా దీర్ఘకాలం నిలిచే ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించింది" అని పాఠశాల డైరెక్టర్ అను దీప్ సొగాని అన్నారు. ప్రిన్సిపల్ మాధురి, Jr KG ఉపాధ్యాయుల శ్రద్ధను అభినందించారు.

## ఘనంగా ధన్వంతరి జయంతి ఉత్సవాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకు న్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం చల్లూరు ఆర్ఎంపి డాక్టర్లకు చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యాల సతీష్, మండల అధ్యక్షులు నారాయణ దాస్, కార్తీక్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి తూముల శ్రావణ్ కుమార్, చల్లూరు గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, అనిల్, ముత్యాల సంపత్, చల్లూరు గ్రామ గౌరవ అధ్యక్షులు నారాయణ, శంకర్, కొత్తగట్టు కుమార్, సతీష్, హరీష్, శంకర్, సతీష్, ఆర్ఎంపి డాక్టర్స్ చిన్న మాధవుని నరసింహారాజు, గంజి రాజేందర్, దాసరి శ్రీనివాస్, డాక్టర్ రమేష్, కుల సభ్యులు పాల్గొన్నారు.

## మాల మహానాడు అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన మాల మహానాడు నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవడానికి మాల మహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్ రాగ మాల నాయ కులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో మండలాల్లో జరుగు తున్నటువంటి పరిణామాల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో మాల మహానాడు కమిటీ లువేసి మాల సోదరులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడి అంజయ్య గూడ కమలాకర్, సొల్లు అజయ్ వర్మ, మామిడి అనిల్,ఎలుక ఆంజనేయులు, ఎలుక దేవయ్య, దొంత తిరుపతి,గూడ తిరుపతి,సుంక నరేందర్, వెన్న రాజమల్లు, ఎలుక సంతోష్,కుమార్ తదితరులు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదే శాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్, శిశుగ్రహాలను సందర్శించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువు కుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలిపారు. బాలసదన్, శిశు గృహాల లోని వంట, ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సంద ర్భంగా శిశు గృహాలో ఉన్న పిల్లల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకో వాలని, శిశు గృహము తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, పిల్లలకి అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లి వెంటనే చికిత్స చేపిం చాలని కోరారు.పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరా రు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవ లసిందిగా నిర్వాహకులను ఆదేశించారు .ఇట్టి కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, బాలసదన్, శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనంగా నియామకమైన పలువురికి సన్మానం

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలో స్థానిక ఫంక్షన్ హాల్లో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా చిగుళ్ల శ్రీనివాస్, కొత్తపల్లి పట్టణ కురుమ సంఘం అధ్యక్షు నిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బైరి రాజు, కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శిగా చింతల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా మన ఆదర్శ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన ఆదర్శ రైతు ఉత్పత్తి దారుల సంఘం కన్వీనర్ కిషన్ రెడ్డి గారు, కో కన్వీనర్, చిట్కూరి శ్రీనివాస్, డైరెక్టర్లు ఉమ్మెత్తల లక్ష్మారెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, జేరిపోతుల వాసు, చిట్కూరి బీరయ్య, ప్రతాప్ రెడ్డి,శవల్ల గంగయ్య, అంకాల హనుమండ్లు, కూతటి శ్రీనివాస్, మకాల పోచమల్లు, తదితరు రైతు సభ్యులు పాల్గొన్నారు.

## మైసమ్మ గుట్ట నుండి కరీంనగర్‌కి బ్రిడ్జి వేయడానికి స్థల పరిశీలన చేయాలి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని మైలా రం మైసమ్మ గుట్ట వద్ద కరీంనగర్ కి బ్రిడ్జి వేయాలని బ్రిడ్జి జేఏసీ సాధకులు సంపత్ ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లా డుతూ మైలారం మైసమ్మ గుట్ట వద్ద నుండి కరీంనగర్‌కి బ్రిడ్జి వేస్తే గన్నేరు వరం మండలం నుండి కరీంనగర్ కి 9 కిలోమీటర్లు చేరుకోవచ్చు అని ఆయన అన్నారు. నిన్న జరిగిన బ్రిడ్జి స్థల పరిశీలనలో చొక్కారావు పల్లె నుండి ఖాజీపూర్‌కి బ్రిడ్జి వేయడం వల్ల కరీంనగర్ చేరుకోవడానికి 28 కిలోమీటర్ల దూర ప్రయాణం ఉందని అదే మైసమ్మ గుట్ట వద్ద నుండి కరీంనగర్ చేరుకోవడానికి 9 కిలోమీటర్లు మాత్రమే అన్నారు. మైలారం మీదుగా వేసే బ్రిడ్జ్ మూడు మండలాల ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. మన ఎమ్మెల్యే సత్యనారాయణ బృందం ఒకసారి మైసమ్మ గుట్ట వద్ద నుండి కరీంనగర్ కి బ్రిడ్జ్ వేయడానికి స్థల పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ధర్నా చేయడానికి అయినా సిద్దమే అన్నారు.

## 13వ రోజుకు చేరుకున్న మహా పాదయాత్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మంగళవారం మహా పాదయాత్ర 13 రోజు గడప నాగరాజు ఆధ్వర్యంలో భిచూపల్లి గద్వాల్ జోగులాంబ జిల్లా కృష్ణ నదిలో స్నానాలు ముగించుకొని హనుమాన్ దేవాలయంలో పూజలో పాల్గొన్నరు. డి.సంపత్ గురుస్వామి ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ ఈ మహా పాదయాత్ర బృందం ఈలాగే ముందుకు కొనసాగాలని బిచూపల్లి హనుమాన్ దేవాలయంలో పూజ లు జరిపించడం జరిగింది.ఈ పూజలో కోటేశ్వరరావు గురు స్వామి సంతోష్ గౌడ్, రామ కృష్ణ శివ గౌడ్, బండారి శ్రావణ్, గోపి కృష్ణ, వినయ్ రెడ్డి, లడ్డు గురు స్వామి, హరీష్, నరేష్, విజయ్ పాల్గొన్నారని అన్నారు.

## రైతుల సంక్షేమమే ఆయన ధ్యేయం

**- పిఏసిఎస్ గోదాం నిర్మాణం కై ఫలించిన పోరాటం**

**- సింగిల్ విండో డైరెక్టర్ కట్కూరి మధుసూదన్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల, బొంతుపల్లి, కిష్టం పేట, మల్లన్నపల్లి లతో పాటు మరో గ్రామంలోని రైతులకు ఉపయోగపడే పిఏసిఎస్ గోదాంకు సింగి ల్ విండో డైరెక్టర్ కట్కూరి మధుసూదన్ రెడ్డి చేసిన కృషి ఫలించింది. వివరాల్లోకి వెళితే వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంతో పాటు మరో గ్రామాల రైతుల కొరకు అందుబాటులో ఉండే విధంగా పిఏసిఎస్ గోదాం నిర్మాణం కొరకు గత రెండు సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ సింగిల్ విండో డైరెక్టర్ కట్కూరి మధుసూదన్ రెడ్డి తిరిగి సర్వే నెంబర్ 923 గల ప్రభుత్వ భూమి సేకరణ చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామాల అభివృద్ధి కొరకు గోదాం నిర్మాణం చేయాలని సంకల్పిం చుకున్నాడు. నేడు ప్రజల సహకారంతో గోదాం నిర్మాణం కొరకు ఆ సర్వే నెంబర్‌లోని భూమిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోదాం నిర్మాణం కై




ఆదేశాలు జారీ చేశారు. ఈ సంద ర్భంగా ఐదు గ్రామాల రైతులు మధు సూదన్ రెడ్డిని అభినందిస్తూ రైతుల పాలిట దేవుడిలా భావిస్తున్నారు. అంతే కాకుండా గోదాం నిర్మాణంకై పాటు పడతానని ఆయన హామీ ఇచ్చారు.

## క్రిబ్కో ఆర్జిబి సభ్యులుగా 5 గురు ప్యాక్స్ చైర్మన్‌లు

**సూర్య, చొప్పదండి**



క్రిబ్కో ఎరువుల కంపెనీ 10 వ ఆర్జీబీ (రిప్రెసెంటేటివ్ జనరల్ బాడీ) సభ్యులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకార సంఘాల చైర్మన్లు 5 గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో గంభీరావుపేట చైర్మెన్ కొండూరి రవీందర్ రావు, పొరండ్ల చైర్మెన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, అల్మాస్పూర్ చైర్మెన్ వుచ్చిడి మోహన్ రెడ్డి, చొప్పదండి చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, కల్లెడ చైర్మెన్ అన్నమనేని సందీప్ రావు లు ఎన్నికయ్యారు. వీరిని క్రిబ్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణయ్య అభినందించారు.

## జమ్మికుంట మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించారు దీపావళి పండుగ సందర్భంగా గురువారం అమావాస్య సందర్భంగా శుక్రవారం సెలవు కాగా శని ఆదివారాలు సాధారణ సెలవులు ఉంటాయని మార్కెట్ కార్యదర్శి మల్లేశం తెలిపారు తిరిగి సోమవారం మార్కెట్ ప్రారంభమవుతుందని తెలిపారు రైతులు శుభ్రపరిచి ఆరబెట్టిన పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరలు పొందాలని సూచించారు.

## గ్రామ దేవతలను పూజించడం మన సంస్కృతి సాంప్రదాయాలకు నెలవు

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణలో గ్రామ దేవతలను పూజించడం మన సంస్కృతి సాంప్రదాయాలకు నెలవని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శ్రీ పెద్దమ్మ దేవాలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం, 11 గంటలకు స్థాపిత దేవత హోమం,ప్రధాన కలశ స్థాపన హోమం పూర్ణాహుతి అనంతరం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.భాజా భజరలతో ఆయనకు ఘన



స్వాగతం పలికారు. పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమూర్తులు ఆశీర్వచనం చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామదేవతలను పూజించడం మన తెలంగాణలో ఒక సాంప్రదాయమని కుటుంబ సభ్యులు, గ్రామాలు చల్లంగా ఉండాలని కోరుకుంటూ వేడుకలు నిర్వహిస్తామని ఇలాంటి హైందవ సంస్కృతి ఎప్పటికీ కొనసాగాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కీసరి నాగరాజు, కర్నాల భద్రాచలం, వంకాయల కార్తీక్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, ఎల్లె లక్ష్మీనారాయ ణ, బొప్ప దేవయ్య, గోలి వెంకట రమణ, గుండ్లపల్లి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య సిరిసిల్ల టౌన్**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయ ఆడిటోరియంలో సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ, కులసర్వేపై జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సిబ్బందికి మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ ఒకటో తేదీ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదలు కానుందని,మాస్టర్ ట్రెయినర్లు తమ పరిధిలోని ఎన్యుమరేటర్లకు సర్వే సందర్భంగా తీసుకోవాల్సిన వివరాలను వాటిని నిర్ణయించిన ఫారాల్లో నింపాలని సూచించారు.ప్రతి అంశానికి సంబంధించిన అన్ని వివరాలు బుక్ లెట్లో ఉన్నాయని,వాటికి అనుగుణంగా నిర్ణిత ఫారాల్లో కోడ్స్ వేయాలని తెలిపారు.సర్వేతో జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలు తెలుస్తాయని, ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టనున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి ఫలాలు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు. సర్వే సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాటించాల్సిన నియమాలు జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్,వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్,జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య,ఎస్డిసీ రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకూ కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య.ఇల్లంతకుంట**



కార్పొరేట్ స్థాయిలో పేదలకు కూడా వైద్యం అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారుమంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిది నుండీ మంజూరు చేసిన చెక్కులను పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకునే పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటుం దని, సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే ఈ సాయం అర్హులైన వారందరికీ సీఎంఆర్ఎఫ్తో పాటు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మండలంలోని 34 మంది లబ్ధిదారులకు 9.66 లక్షల చెక్కులను అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎం సి చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, తహసీల్దార్ ఫారుఖ్, ఎంపిడిఓ శశికళ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,పార్టీ నాయకులు అంతగిరి వినయ్,కె.భాస్కర్ రెడ్డి, కేశవరెడ్డి,వీరేశం.అనంతరెడ్డి, పి.రాజేందర్ రెడ్డి, నర్సింగం, ఎం.రాజేశం పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 10 హెచ్పిలకు కొనసాగుతున్న విద్యుత్ సబ్సిడీని 25 హెచ్పిలకు పెంచుతూ ఈఆర్సి నిర్ణయించడానికి హర్షిస్తూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.ఈ మేరకు సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో సిరిసిల్ల వస్త్రా పరిశ్రమ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వస్త్ర పరిశ్రమకు ఇస్తున్న సబ్సిడీని 25 హెచ్పీ లకు పెంచడానికి హర్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు 10 హెచ్పిలకు 50 పర్సెంట్ సబ్సిడీ అమలవుతుండగా దీనిని పెంచాలని ప్రభుత్వానికి ఎన్ని విన్నపాలు చేసిన పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 10 హెచ్పీలకు కొనసాగుతున్న విద్యుత్ సబ్సిడీని 25 హెచ్పీలకు పెంచుతూ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు.విద్యుత్ సబ్సిడీ 25 హెచ్పిలకు పెంచడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, తుమ్మల నాగేశ్వరరావు,శ్రీధర్ బాబు,ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుకుపల్లి సీతారాములు, ఎమ్మెల్యే పూనమ్నేని సాంబశివరావులకు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఐక్యవేదిక ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో ఐక్యవేదిక సభ్యులు తాటిపాముల దామోదర్, గౌడరాజు,ఏనుగురు ఎల్లయ్య,గోలి వెంకటరమణ, కట్టెకుల లక్ష్మీనారాయణ,కోడం అశోక్,పిస్క మధు, గాజుల రవి,మూసం రమేష్,కోడం రమణ,పంతం రవి,బూట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకొని కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మృతి చెందిన పోలీస్ లకు నివాళులర్పిస్తూ సిరిసిల్లలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.అమరవీరులను తలుచుకుంటూ సిరిసిల్ల నేతన్న చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర



కీలకమని,రాత్రనక పగలనక వాళ్ళ కుటుంబాలను ప్రక్కన పెట్టి ప్రజల రక్షణ కోసం అవిశ్రాంతంగా పోలీసులు కృషి చేస్తున్నారని అన్నారు. పోలీసుల సేవలు మరువలేనిదని విధి నిర్వహణలో అసలు బాసిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

## ఖాళీన మోటార్లకు మరమ్మతులు చేయక.. తాగు నీటి అవస్థలు

- ఏడాది గడిచిన పట్టించుకోని అధికారులు
- లక్షల ప్రజాధనం నిరుపయోగం
- మరమ్మతులు చేయాలంటున్న గ్రామస్తులు

**సూర్య గంభీరావుపేట**



బోరు మోటర్లు కాలిపోయి ఏడాది గడిచిన గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడం వలన ప్రజలు తీవ్ర నీటి ఎద్దడితో అవస్థలు పడుతున్నారు.గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో శివాజీ విగ్రహం సమీపంలో బోరు మోటర్లు కాలిపోయి ఏడాది గడిచిన గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పుష్కలంగా నీరు ఉన్న కాలిపోయిన బోరు మోటార్లకు మరమ్మతులు చేయకపోవడంతో తాగునీటికి అవస్థలు పడుతున్నామని లక్షలు వెచ్చించి వేసిన బోర్లకు మరమ్మతులు చేయకపోవడంతో ప్రజ ధనం వృధా అవుతుందన్నారు. తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకో పోకపోవడం పలు విమర్శలకు



తావిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలిపోయిన బోరు మోటార్లకు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలములోని 22 గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేవలం టెంకాయకే పరిమితమైనాయని కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తున్నారు.మండల వ్యాప్తంగా ఇప్పటికే సగానికి పైగా అతి తక్కువ ధరకే రైస్ మిల్ లకు కొనుగోలు చేసి రైతులకు సరియై న మద్దతు ధర దొరకలేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయములో ఈ సమయానికి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసినారని,ఇప్పటి వరకు రైతు బంధు,రైతు భీమా లేదు,రైతులను చాల ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గు చేటు అని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు.ఇక నైనా వెంటనే కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అన్నారు.

## ద్విచక్ర వాహనం దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రములో బకెట్ బిర్యాని హోటల్ యజమాని తన్నీరు నరేందర్ రావు 2023 ఆగస్టు 17వ తేదీన తన హోటల్ ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనం చోరీ జరిగిందని పోలీస్ స్టేషన్లో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా ద్విచక్ర వాహనంను దొంగతనం చేసిన వ్యక్తి పెద్దగుండావెల్లి గ్రామానికి చెందిన పంజా చందునీ అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్ కి తరలించారు.విచారణ అనంతరం అప్పటి ఎస్సై శేఖర్ కోర్టులో చార్జీషీట్ దఖాలు చేశారు.కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ కేసు వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీందర్ నాయుడు ఆధ్వర్యములో కోర్టు కానిస్టేబుల్ అడేపు దేవేందర్ సాక్షులను ప్రవేశ పెట్టగా కేసు పూర్వ పారాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితుడు పంజా చందుకి ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు 100 రూపాయల జరిమానా విధించారు.

## భవన నిర్మాణ కార్మికురాలు మృతి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణానికి చెందిన కాతం లలిత అనే భవన నిర్మాణ కార్మికురాలు కూలి పని చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలింది.దీంతో స్థానికుల సహాయంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలి భర్త శంకరయ్య అనారోగ్యంతో మంచం పట్టగా, ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.లలిత రోజువారి కూలిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. బాధితులకి నివసించడానికి ఇల్లు లేక అద్దె ఇంట్లో కొనసాగుతున్నారు.ఇట్టి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# దీపావళి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము

## - సమస్త భక్తులకు కొంగుబంగారంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి

## - మహిమాన్విత దివ్య క్షేత్రంలో అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగ వేడుకల కోసం కరీంనగర్లోని శ్రీ మహాశక్తి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు కొంగు బంగారంగా మారింది. విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మి గా, విద్యార్థులకు విద్యాలక్ష్మిగా , ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మిగా , సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా, అష్ట ఐశ్వర్య ప్రదాయినిగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ప్రసిద్ధికెక్కింది. శ్రీ శ్రీ శ్రీ విరూపాక్ష హంపి జగద్గురు శంకరాచార్య దివ్య ఆశీస్సులతో శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికిఆలయనిర్వాకులు తగిన ఏర్పాట్లు చేశారు. మంగళవారం రోజు నుండి దీపావళి మహోత్సవ వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో దేవాలయ ప్రాంగణాన్ని విద్యుత్



దీపాలు, పూల అలంకరణతో కనువిందు చేసేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ అమ్మవార్లకు నాణేలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. 30వ తేదీ ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు అమ్మవార్లకు ఫల పంచామృతం, మంగళ ద్రవ్యాభిషేక కార్యక్రమాలు, 31 గురువారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండగ సందర్భంగా ఉదయం ఉదయం ఏడు గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, మహా హారతి , నవంబర్ ఒకటో తేదీ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు లక్ష్మీ కుబేర హెూమము, పూర్ణాహుతి , తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను చేపట్టనున్నారు. హిందూ సంస్కృతికి అద్దం పట్టే దీపావళి పండుగను ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నాడు నరక చతుర్థి గానూ, అమావాస్యను దీపావళి పుణ్యదినంగా జరుపుకుంటున్నామని, ఈ రోజున శ్రీ మహాలక్ష్మి పూజ జరిపి, రాక్షసుల బాధలు తొలగిన ఆనందాన్ని వ్యక్తం చేయడానికి దీపాలంకరణ చేసి బాణాసంచా కాలుస్తున్నామని, సకల సంపదలకు నిలయమైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని నిష్టతో పూజించే వారికి సిరి సంపదలు సుఖసంతోషాలు చేకూరుతాయని ఆలయ పండితులు తెలిపారు. దీపావళి పండుగనాడు శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని పూజించి అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# సర్వేకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై నిర్వహించే సర్వేకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాలులో ఇంటింటి సర్వే ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ లో నిర్వహించే ఇంటింటి సర్వేకు అధికారులు సన్నద్ధం కావాలన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాలవారీగా ఎంపీడీఓ లు,తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, నగరపాలిక పరిధిలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి అని అన్నారు.డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ



ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు.సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్యూనేటర అదనంగా ఎమ్యూనేటర్లు కూడా సిద. ఒక్కో ఎన్యుమరేటర్ కు 150 కుటుంబాల బాధ్యత అప్పగించాలన్నారు.తమకు కేటాయించిన అన్ని కుటుంబాల డాటా ఎన్యుమరేటర్ సేకరించాలన్నారు.ఎన్యుమరేటర్ సేకరించిన డేటాలో 10% కుటుంబాలను రాండంగా ఎంచుకొని ఆ ఇళ్లను సందర్శించి డేటాను ..సూపర్ వైజర్లు మరల తనిఖీ చేయాలన్నారు. ముందుగా సర్వే చేసే ఇళ్లను ఎంచుకొని స్టిక్కర్ అంటించాలన్నారు.తహసీల్దార్, ఎంపీడీఓల దగ్గర గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.సర్వే సమయంలో ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య, ఆధార్, రేషన్ కార్డులు, భూముల సమగ్ర వివరాలు దగ్గర ఉంచుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు ప్రపుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, శిక్షణకలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్డీఓ శ్రీధర్, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, సి పి ఓ కొమురయ్య,మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరి కార్యకర్తలపై అజమాయిషి చేస్తున్నారు

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తల పై అజమాయిషి చేస్తున్న విషయాన్ని కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఇటీవల దారుణ హత్యకు గురైన మారు గంగా రెడ్డి సంతాప సభ మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నాయకులు, కార్య కర్తలు గంగ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ



కార్యాలయంలో నిత్యం అందుబాటు లో ఉంటూ గంగారెడ్డి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. జీవిత కాలం ప్రజా క్షేత్రంలో ఉండి నా కుటుంబానికి కూడా అండగా నిలుస్తాడు అని భావించిన అన్నారు. జగిత్యాల లో చేపట్టిన ప్రతి కార్యక్రమంలో గంగా రెడ్డి కీలక భూమిక పోషించారు. ప్రభుత్వం అధికారంలో ఉండడం తో బాధ్యత ఉంది.పదవులు లేకున్నా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యక్రమం నిబద్ధతతో విజయవంతం చేస్తున్న, గీతా కార్మికుల పక్షాన చీఫ్ లిక్కర్ నిషేదించెలా మహిళలకు అండగా నిలిచిన అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి పదవులు పొందటం హక్కుగా భావిస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఎవరు ఏ పార్టీ లో ఉన్నారో తెలియని పరిస్థితి ఉంది అని అసహనం వ్యక్తం చేశారు. ాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై వివక్ష కొనసాగుతోంది, ప్రత్యర్థి ఎవరో కూడా తెలియని పరిస్థితిలో ఉండడం తో ఎవరి పై పోరాటం చేయాలి కూడా తెలియని దుస్థితి ఉంది అని చెప్పారు.



# పోలీసు అమరవీరుల సంస్మరనార్ధం కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా, వారి సంస్మరనార్థం మంగళవారం నాడు అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మినారాయణ గారి చేతుల మీదుగా కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక ఇందిరాచౌక్ (గీతా భవన్ చౌరస్తా) నుండి పోలీసు హెడ్ క్వాటర్స్ నందలి పోలీసు అమరవీరుల విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలనునిర్వహించామన్నారు. దానిలో భాగంగా ఈ కార్యక్రమం కూడా నిర్వహించామన్నారు. పోలీస్ అమరవీరులు త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డీసీపీ తో పాటు ఏసీపీలు వెంకటరమణ , నరేందర్ , వేణుగోపాల్ , మాధవి , కాశయ్య లతో పాటు అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉద్యోగాల కల్పనకు జాబ్ మేళాలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నగరంలోని కలెక్టరేట్ లో వైష్ణవి టెక్నాలజీస్, కాసాని ఫౌండేషన్, మైత్రి చానల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా వాల్ పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. నవంబర్ 3వ తేదీన టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళాను చేపట్టనున్నామని... వైష్ణవి టెక్నాలజీస్ చైర్మన్ శ్రీకాంత్ కొడిత్యాల అన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఇట్టి మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. సుమారు 5వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా.. దాదాపు 100 కంపెనీలు హాజరుకానున్నాయని తెలిపారు. ఐటీ, బ్యాంకింగ్, మార్కెటింగ్, టెక్నికల్ మ్యాన్ ఫాక్చరింగ్ రంగాలలో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని... జిల్లా టీఎన్జీవోస్ అద్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు వైష్ణవి టెక్నాలజీస్ చైర్మన్ శ్రీకాంత్ కొడిత్యాల, ఎండీ విజయరఘురామరాజు, జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జాబ్ మేళా కో ఆర్డినేటర్ పుల్లూరి చందర్, ప్రతినిధులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైక్ లు ఎదురెదరుగా డీకొని ఒకరి మృతి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం తిప్పన్న పేట వద్ద మంగళవారం రెండు ద్విచక్ర వాహనాలు డీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. రెండు బైక్ లు డీకొనగా రోడ్డు పై కింద పడిన స్కూటీ పై ప్రయాణిస్తున్న వ్యక్తి తల పై నుండి గుర్తుతెలియని వాహనం వెళ్లడం తో తల నుజ్జు నుజ్జు



అయ్యింది. మృతుడు జగిత్యాల రూరల్ మండలం గుటరాజ్ పల్లి కి చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నారు. జగిత్యాల పట్టణం హను మాన్ వాడకు చెందిన మరో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలాన్ని ఎస్సై సధాకర్ పరిశీలించి మృత దేహాన్ని జగిత్యాల ప్రభుత్వ అస్పత్రి కి తరలించారు.

# పేద విద్యార్థుల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి వారికి క్షమాపణ చెప్పాలి

**- అస్వస్థతకు గురైతే అస్తమా అనడం అవివేకమే - గడ్డిమందు కొట్టిన చోట విద్యార్థులతో పని చేయించిండ్లు**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య మంథని**

అధికారంలోకి రాగానే మంథని ఎమ్మెల్యే అహంకారంతో మాట్లాడుతున్నాడని, ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురైతే పూర్తి వివరాలు తెలుసుకోకుండా ఆయన మాట్లాడిన తీరే ఇందుకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఆయన జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు, కస్తూర్బా గురుకుల పాఠశాల ఆవరణలో రెండు మూడు రోజుల క్రిందటే పరిశుభ్రత కోసం గడ్డి మందు కొట్టించారని, అయితే విద్యార్థులకు పనిష్మెంట్ పేరుతో గడ్డి తొలగించే పని అప్పగించడంతో అస్వస్థతకు గురైనట్లు తమకు పూర్తి సమాచారం అందిందన్నారు. అయితే విద్యార్థులు అస్వస్థతకు గురైతే పరామర్శించిన మంథని ఎమ్మెల్యే శీతాకాలం కావడంతో చలి ప్రభావంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, అస్తమా కారణమనే రీతిలో మాట్లాడారని, మంత్రిగా



ఆయన మాట్లాడిన తీరు అవివేకానికి నిదర్శనమని అన్నారు. చలికాలంలో ఒక్కరో ఇద్దరో విద్యార్థులకు అస్తమా ఉంటే అస్వస్థతకు గురవుతారే కానీ పదుల సంఖ్యలో ఒకేసారి అస్వస్తతకు ఎలా గురవుతారనే విషయాన్ని ఆలోచన చేయకుండా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని గురుకులాల పనితీరు అధ్వాన్నంగా మారిపోయిందని, అక్కడక్కడ ఇలాంటి ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయని వాపోయారు. మంథని శివారులో నిన్న జరిగిన ఇసుక లారీ ప్రమాదంలో నడిరోడ్డుపై మృతి చెందిన శైలజ మృతదేహాన్ని తరలించక ముందే, కనీసం కొద్ది సేపు కూడా లారీలను ఆపకుండా పంపించారని, ఆనాడు తమ ప్రభుత్వంలో ఇసుక రవాణాపై ఆరోపణలు చేస్తూ, అధికార పార్టీ నాయకులపై ఆపాదించారని, క్వారీల వద్దకు పోయి ఏనాడు ధర్నా కానీ, లారీలను ఆపే ప్రయత్నం చేయలేదన్నారు. ఆరోజు నుంచి ఈరోజు వరకు ఇసుకతో మంథని ఎమ్మెల్యేకు సంబంధం ఉంది కనుకనే ఇసుక మీద ఏనాడు మాట్లాడలేదని, ఇసుకను వాడుకునే ప్రయత్నం చేసింద్రనీ అన్నారు. అలాగే గురుకుల పాఠశాలలలో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అర్థం అవుతుందని, ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను పనిష్మెంట్ పేరుతో ఇబ్బందికి గురిచేయడం సరికాదన్నారు. ఈ విషయంలో విద్యార్థుల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేగోళపు శంకర్ గౌడ్, పోతు పెద్ది కిషన్ రెడ్డి, శంకేసి రవీందర్, తగరం శంకర్ లాల్, గుజ్జుల రాజిరెడ్డి, సూదాటి రవీందర్రావు, గొబ్బూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు జాప్యం చేయడంలో కుట్ర దాగి ఉంది

**- భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు అట్టహాసంగా ఎమ్మెల్యేలు ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క గింజ వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయకపోవడంలో కుట్ర దాగి ఉందని రైతులు అడ్డుకి పావు సేరు వ్యాపారులకు అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలేదని ఈ సందర్భంగా విమర్శించారు. జిల్లాలో కోతల సీజన్ మొదలై నెల రోజులు కావస్తున్న ఇంతవరకు ఒక్క గింజ కూడా కొనకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం ప్రభుత్వం కొనకపోవడంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని రైతులు ఏం చేయాలో అర్థంకాక వర్షం వస్తుందా వడ్లు తడుస్తాయా అనే భయంతో మిల్లర్లకు వారు చెప్పిన ధరకే అమ్ముకోవడంతో క్వింటాల్కు దాదాపు 500 నుంచి 600 రూపాయలు నష్టపోతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటుంది. తక్షణమే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మిల్లులను అలాట్మెంట్ చేయడం ద్వారా కొనుగోలు ప్రారంభించాలని ఈ సందర్భంగా మేము డిమాండ్ చేస్తున్నాం. సన్న వడ్ల విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వం బోనస్ 500 ఇస్తానన్నప్పటికీ ఎటువంటి విధివిధానాలు ఖరారు చేయకపోవడంతో రైతులు సన్న వడ్లను ధర వచ్చిన కాడికి అమ్ముకుంటున్నారు. వెంటనే సన్న రకాల వడ్లను కొనుగోలు చేసే విధివిధానాలను రూపొందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. గత పార్లమెంట్ ఎన్నికలతో పాటు తెలంగాణలో మరియు ఒరిస్సాలో శాసనసభకు ఎన్నికల జరిగినవి ఒరిస్సా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కూడా 500 బోనస్ ఇస్తామని చెప్పి గత సీజన్ నుండే సన్నా దొడ్డు రకాల వడ్లను 3100 రూపాయలు ఇచ్చి రైతుల దగ్గర నుండి కొనుగోలు చేస్తుంది కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు చేయడంలో తాత్సారం చేయడంతో పాటు 500 బోనస్ ఇవ్వడంలో పూర్తిగా విఫలమైంది. కాబట్టి జిల్లా అధికారులు వెంటనే చర్య తీసుకొని ధాన్యం కొనుగోలుకు మిల్లులను అలాట్మెంట్ చేయడం ద్వారా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వచ్చిన వడ్ల తోటే కొనుగోలు కేంద్రాలు నిండిపోయాయి. రైతులు ఇక ముందు కోతలు కోసేవారికి కొనుగోలు కేంద్రాల్లో స్థలం లేక ఎక్కడ పోయాలో అర్థం కాని పరిస్థితిలో రోడ్లపై వడ్లను ఆరపోస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వానికి కనబడటం లేదా అని అన్నారు.



# బిఆర్ఎస్ నాయకులు చిల్లర మాటలు మానుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇస్తామన్న సబ్సిడీ టారిఫ్ ను 10 హెచ్పి ల నుండి 25 హెచ్పిలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇక్కడ వస్త్రా పరిశ్రమను గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇక్కడి కార్మికులను ఆదుకునే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన బతుకమ్మ చీరల బకాయిలను చెల్లిస్తున్నా మని, నూలు డిపో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నిన్నటి వరకు10 హెచ్పీల వరకు విద్యుత్ సబ్సిడీ ఉండేదని ఇప్పుడు 25 హెచ్పీలకు పెంచుతూ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను పదేళ్లలో నిర్వీర్యం చేశారని కార్మికుల కు శాశ్వత ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ పుణ్యమా అనే విద్యుత్ సబ్సిడీ పెరిగిందని ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు.ఇలాంటి చిల్లర మాటలు మానుకోవాలని ప్రభుత్వానికి తగిన సూచనలు సలహాలు ఇచ్చి ప్రజల మనల్ని పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప,జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకట రమణ,ఆకలి సతీష్, కోడూరు దత్తు,జడల రాజు,వెంగల అశోక్,బొప్ప దేవయ్య,బచ్చు ప్రసాద్,ఎండి అహ్మద్, గోస్కుల మహేందర్, బొద్దుల శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.




# ఏఐటీయుసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుందాం

**సూర్య-గోదావరిఖని**



ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి కాలరీస్‌లోని కార్మికులు ఘనంగా జరుపుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అక్టోబర్ 30న అన్ని బొగ్గు గనులు, డిపార్ట్మెంట్ ల వద్ద ఏఐటియుసి పతాకాలను ఎగురవేయాలని, 31 న గోదావరిఖని పట్టణంలోని భాస్కర్ రావు భవన్‌లో ఉదయం 10 గంటలకు యూనియన్ పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి అనేక పోరాటాలు, సమ్మెలు చేసి అనేక చట్టాలను సాధించి పెట్టిన ఘనత ఏఐటియుసి దే నని గుర్తు చేశారు. సింగరేణిలో ఏఐటియుసి పోరాటాల ఫలితంగా కార్మికులకు లాభాల్లో వాటా, దసరా అడ్వాన్స్, దీపావళి బోనస్ తోపాటు అనేక ఇంక్రిమెంట్ లు, అలవెన్సులు సాధించడం జరిగిందని వివరించారు. అక్టోబర్ 31న సింగరేణిలో సెలవు ఉన్నందున అక్టోబర్ 30 న ఉదయం 7 గంటలకు అన్ని గనులు, డిపార్ట్మెంట్లులపై ఏఐటియుసి పతాకాలను ఎగురవేయాలని, 31న భాస్కర్ రావు భవన్‌లో ఏఐటియుసి పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, పర్లపెల్లి రామస్వామి, ఉప్పులేటి తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఆశాల సారయ్య, గుంపుల కుమారస్వామి, తాళ్ళపెల్లి సురేందర్, వినయ్ కుమార్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ దుదిళ్ల శ్రీధర్ బాబుకు ఉద్యమకారులు వినతిపత్రం అందించారు. సెంటినరీ కాలనీకి ఇటీవల వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబును ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మల్లు భట్టి విక్రమార్కగారి పాదయాత్రలో భాగంగా పెద్దపల్లి జెండా కూడలిలో వినతి పత్రం సమర్పించగా, శ్రీదర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెడతామని చెప్పి 10 నెలలు కావస్తున్నా పుట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా మీరు ఇచ్చిన హామీలలోబాగంగా మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం,రూ.25 వేల పెన్షన్,సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటుకు కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి కదార కళాధర్ రెడ్డి,పెద్దపల్లి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, మండల నాయకులు సిహెచ్ ప్రతాపరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య, ఇల్లంతకుంట**



ప్రభుత్వం ప్యాక్స్, ఐకేపి, మార్కెటింగ్ శాఖల ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, సజావాగా కొనుగోళ్లను నిర్వహించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఇల్లంతకుంట, గాలిపల్లి ప్యాక్స్ ఆధ్వర్యంలో మండలంలోని అంతగిరి, వంతడ్పుల, తాళ్లపల్లి, గాలిపెల్లి, జవారిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఐ రెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు రొండ్ల తిరుపతి రెడ్డి, అన్నాడి అనంతరెడ్డి,తహశీల్దార్ ఫారుఖ్,ఎంపీడీవో శశికళ,ఏఎంసి, ప్యాక్స్ డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గఅధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, నియోజక అధికార ప్రతినిధి పసుల వెంకటి,నాయకులు,కె.భాస్కర్ డ్డి,కేశవరెడ్డి,వీరేశం, పి.రాజేందర్ రెడ్డి, నర్సింగం, ఎం.రాజేశం, తోపాటు తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలి

## - రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య తిమ్మాపూర్**

విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చారు. చదువులో మీ సత్తాను నిరూపించుకొని గర్వంగా ముందుకెళ్లాలని సూచించారు. మంగ ళవారం రాత్రి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో స్పోర్ట్స్ మీట్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంత్రి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి తోపాటు మానకొండూరు చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బాలికలకు చదువుకునే హక్కు ఉందని విద్యా విషయంలో నామోషిక ఫీల్ కావద్దని సూచించారు. రాబోయే కాలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. గత ఐదు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లాల స్పోర్ట్స్ మీట్ ను అద్భుతంగా నిర్వహించారని తెలిపారు. 500 మందికి పైగా విద్యార్థులు 14, 19 కేటగి రీల క్రీడా పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. గత ప్రభుత్వ హాయంలో కంటే మహాత్మ జ్యోతిబాపూ లే గురుకులల్లో అనేక విప్లమాత్మక మార్పులు తమ ప్రభుత్వం తీసుకొచ్చిందని వెల్లడించారు.



అనేక వసతులను తమ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకుంటూ విద్యార్థులు దేశానికి రాష్ట్రానికి విద్యలో మంచి పేరు తీసుకొచ్చేలా ముందుకెళ్లాలని సూచించారు. రోజురోజుకు వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. రాబోయే రోజుల్లో బాగా చదువు కొని విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రత్యేకమైన కేటగిరీల వారీగా ఎంగిండియా స్కిల్ యూనివ ర్సిటీలో సీట్ సాధించి కోటి రూపాయల జీతం తీసుకునే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిం చారు. జ్యోతిబాపూలే గురుకులాలలో సోలార్ ప్యూరిపె యర్ వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కష్టపడండి అనుకున్న లక్ష్యాన్ని సాధించండి ఆనందంగా జీవితాన్ని గడపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు సూచిం చారు. గురుకులాలకు సంబంధించిన రెంటు 50% యజమానులకు అందించినట్లు వెల్లడిం చారు. అన్ని వసతులు కల్పిస్తే మిగతా 50% చెల్లిస్తామని స్పష్టం చేశారు. మానకొండూరు చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారా యణ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించేందుకు కఠోరంగా శ్రమించాలని పేర్కొన్నారు. గురుకు లాలు పాఠశాలలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. విద్యా ర్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న పరిష్కరించేం దుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కష్టపడి చదువుతూనే ఉన్నత శిఖరా లు అధిరోహిస్తారని తెలిపారు. ఆ దిశగా క్రమశిక్షణతో కటోరంగ శ్రమిస్తూ ఉపాధ్యాయు లు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని సూచించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి తిమ్మాపూర్ పాఠశాలను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా విద్యార్థులు పేరు తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్పోర్ట్స్ మీట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంత్రితో పాటు ఎమ్మెల్యే లు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



# భారతీయ చరిత్రలో పురాతనమైన వైద్య విధానం ఆయుర్వేదం

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆయుర్వేదం భారతీయ చరిత్రలో పురాతనమైన చక్కగా నమోదు చేయబడిన వైద్య విధానమని, దీని సమగ్ర విధానం 21శతాబ్దంలో కూడా ప్రజల్లో బలంగా ఉందని, చికిత్స విధానం, శరీరం, మనసు ఆత్మ మధ్య సమతుల్యతను కాపాడుకోవడం ద్వారా వ్యాధుల నివారణను ప్రోత్సహిస్తుందని, ఆయుర్వేద చికిత్స ఐదు అంశాలు, దోషాలను సమతుల్యం చేయడంపై దృష్టి పెడుతుందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని హెూటల్ తారక బ్యాంకేట్ హాల్లో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పుర స్కరించుకొని వ్యాప్ కరీంనగర్ విభాగం, పిడీఎంవో ఆయుర్వేద అసోసియేషన్ కరీంనగర్ సంయుక్తంగా నిర్వహించిన ఆయుర్వేద ఇన్నో వేషన్ ఫర్ గ్లోబల్ హెల్త్ అనే అంశంపై ఏర్పాటుచేసిన సెమినార్ ను జ్యోతి ప్రజ్వలన చేసి నరేందర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లా



డుతూ ఆయుర్వేదం వ్యాధుల చికిత్సకు అత్యంత పురాతనమైన పద్ధతుల్లో ఒకటిగా పరిగణించబ డుతుందని, ఆయుర్వేద దినోత్సవం' సందర్భంగా తన శుభాకాంక్షలను తెలియజేశారు. పురాతన వైద్య విధానం మొత్తం మానవాళి యొక్క ఆరోగ్య కరమైన జీవితానికి ఉపయోగకరంగా ఉంటుం దని విశ్వాసం వ్యక్తం చేశారు. మన గొప్ప సంస్కృతిలో ఆయుర్వేదం యొక్క ప్రయోజనంతో ముడిపడి ఉందన్నారు. దీని ప్రాముఖ్యతను నేడు ప్రపంచం మొత్తం గుర్తిస్తోందన్నారు. ఆయుర్వే దంలో ఆయుర్వేదం యొక్క శాస్త్రీయ ఔచిత్యాన్ని ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, వివిధ వ్యాధులకు చికిత్స చేయడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా వారి మతం, జాతి, సామాజిక స్థితి, భౌగోళిక సరిహ ద్దులతో సంబంధం లేకుండా వారి ఆరోగ్య సంరక్షణ కోసం ఆయుర్వేదం యొక్క ఔచిత్యాన్ని హైలైట్ చేస్తుంది. ఏటా ధన్వంతరి జయంతి (ధన్తేరస్) శుభ సందర్భంగా ఆయుర్వేద దినో త్సవం జరుపుకోవడం హర్షనీయమన్నారు. 2016లో ప్రారంభమైనప్పటి నుంచి ఆయుర్వేద దినోత్సవం ప్రపంచ ప్రాముఖ్యతను సంతరించు కుందన్నారు. ధన్వంతరి జయంతి అశ్వినీ మాసంలో 13వ చాంద్రమానం రోజున ధన్వంతరి జన్మదినాన్ని జరుపుకుంటారన్నారు. ధన్వంతరి భగవానుడు ఆయుర్వేద ఔషధం యొక్క దేవుడు, అతను తన చేతిపై అమురుత కలశం ఆయుర్వేద గ్రంథంతో ఉద్భవించాడ న్నారు. పురాణాలు, వేదాలు ధన్వంతరిని దేవతల వైద్యుడిగా వర్ణించాయని చెప్పారు. ఈకార్యక్ర మంలో డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ దశరథ్ నాయక్, డాక్టర్ అమరావత్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రాల్లో ఉన్న దాన్యాన్నే కొంటలేరు, సన్న వడ్లకు భోనస్ ఏమిస్తారు

**- రైస్ మిల్లులకు అలాట్మెంట్ లేదనే-దాళారులను ఆశ్రయిస్తున్న రైతులు**

**- ఇల్లంతకుంట ప్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి**

**సూర్య, ఇల్లంతకుంట**



కొనుగోలు కేంద్రాల్లో వున్న వరి దాన్యాన్ని కొంటలేరు, సన్నరకపు వడ్లకు బోనస్ ఏమి స్తారని రైతులు ప్రశ్ని స్తున్నారని ఇల్లంతకుంట ప్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి అన్నారు. ప్రభుత్వం రైస్ మిల్లులను అలాట్ మెంట్ చేయలేదనే ధాన్యం దళారులు కొంటున్నారన్నారు. ఇల్లంతకుంట సహాకార సంఘం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 19 ధాన్యం కొనుగోలు కేంద్రాలను అర్బాటంగా ప్రారంభించడం జరిగిందే తప్ప చేసిందేమీ లేదన్నారు. మంగళవారం ఇల్లంతకుంట లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి వైస్ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో సగం ధాన్యం కొనడం జరిగిందని, ఈ ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కనీసం రైస్ మిల్లులు కూడా అలాట్ మెంట్ కానీ పరిస్థితి ఉందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేయక పోవడంతో రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ఒక్క గింజ పోకుండా కొంటామని,ప్రయివేట్ వ్యాపారులు తక్కువకు కొంటె చర్యలు తీసుకుంటామని అంటున్నారు తప్ప కొనుగోలు కేంద్రాల్లో గింజ కూడా కొనడం లేదన్నారు.రైతులపై చిత్త శుద్ధి వుంటే వెంటనే రైస్ మిల్లులు అలాట్ మెంట్ చేయించి, కొనుగోళ్లు సవ్యంగా కొనసాగేలా చూడాలన్నారు.

### విద్యుత్ చార్జీల పెంపు విరమణతో బిఆర్ఎస్ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవడంతో మంగళ వారం హుజురాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు చార్జీలను పెంచి ప్రజలను ఇబ్బం దుల పాలు చేయాలని చూస్తున్న తరుణంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విద్యుత్తు సంస్థల అధికారుల వద్దకు వెళ్లి అభ్యంతరం తెలిపారని అన్నారు. ప్రజలపై ఆర్థిక భారం మోపితే టిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, చార్జీలు పెంచడాన్ని విరమించుకోవాలని వారికి సూచించారని అన్నారు. ప్రజల, రైతుల తరపున టిఆర్ఎస్ ఎప్పుడు ఉంటుందని వారికి తెలియజేయడంతో చార్జీల పెంపును వారు విరమిం చుకున్నారని అన్నారు. అధికారంలో లేకపోయినా టిఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని, దీన్నిబట్టి ప్రజలు అర్థం చేసుకుంటు న్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఎప్పుడూ ప్రజల పక్షపాతిగా ఉంటారని, అందుకే చార్జీలు పెంచక ముందే టిఆర్ఎస్ ప్రతినిధులను జెన్ కో అధికారుల వద్దకు పంపించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఎస్. ఐలయ్య, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక, కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, మారేపల్లి సుశీల, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, అపరాధ ముత్యం రాజు, ముక్క రమేష్, పంజాల శ్రీధర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, మైకేల్, రాజేందర్, మోరే మధు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ధాన్యం కొనుగోలను కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి**

**సూర్య సైదాపూర్**



ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని వెనేక్కేపల్లి విశాల పరపతి సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని 18గ్రామాల్లో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని,ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు.కొనుగోలు సెంటర్‌కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాల న్నారు.ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2320, సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్,డైరెక్టర్లు బొమ్మగాని రాజు,నమిడ్ల జమున,గుండేటి జయకృష్ణ,పల్లెని ప్రవీణ్ రావు, ఏలూరు తిరుపతిరెడ్డి,చాడ ప్రకాష్ రెడ్డి,ఓలద్రి మహిపాల్ రెడ్డి, గుగులోతు లక్ష్మి,నాయకులు రాఘవులు,ఎర్రల శ్రీనివాస్,భాషవేణి సంపత్,కచ్చు రవి,తిప్పారపు భువనచంద్ర,తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంట మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించారు దీపావళి పండుగ సందర్భంగా గురువారం అమావాస్య సందర్భంగా శుక్రవారం సెలవు కాగా శని ఆదివారాలు సాధారణ సెలవులు ఉంటాయని మార్కెట్ కార్యదర్శి మల్లేశం తెలిపారు తిరిగి సోమవారం మార్కెట్ ప్రారంభమవుతుందని తెలిపారు రైతులు శుభ్రపరిచి ఆరబెట్టిన పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరలు పొందాలని సూచించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన వెంకటేశ్వరపల్లె గ్రామస్తులు

**సూర్య సైదాపూర్**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వర్ల పల్లె గ్రామస్తులు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం కలిసి గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి,గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. సైదాపూర్ మండలానికి వ్యవసాయ మార్కెట్ మంజూరు అయినందున ఇట్టి వ్యవసాయ మార్కెట్ కు వెంకటేశ్వర పల్లె గ్రామానికి చెందిన ఐదు ఎకరాల స్థలము విరాళంగా ఇచ్చినందుకుగాను అందులో ఉండే ఉద్యోగుల గురించి హమాలీల గురించి సిబ్బంది నియామకాలపై మంత్రికి విన్నవించినట్లు చెప్పారు. మార్కెట్ లో ఉండే ఉద్యోగాలను వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని,గ్రామంలో వివో మహిళా సంఘం భవన నిర్మాణం కోసం 20లక్షలు ఎస్సీ, మాల కులానికి కమ్యూనిటీ మిగులు పనులకు 10లక్షల నిధులు,వెంకటేశ్వర్లపల్లెలో అంగన్వాడి బిల్డింగు బ్యాలెన్స్ పనులకు 5లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. ముదిరాజుల కులస్తులకు దేవుని కుంట,బతుకమ్మ ఆడే బోడబండ స్థలము గుట్ట స్మశాన వాటిక స్థలము ఆకునూరు రెవెన్యూ నుండి వెంకటేశ్వర్ల పల్లె నూతన గ్రామపంచాయతీ వచ్చే విధంగా చూడాలని మంత్రిని వేడుకున్నారు. ఎస్సీ మాదిగ కులానికి కమ్యూనిటీ హాల్ భవనంకు 10లక్షల రూపాయలు,బతుకమ్మ బండ వరకు సిసి రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయిశెట్టి చంద్రయ్య,బొడిగె పద్మజ కొమురయ్య,గాజురవేణి వెంకట స్వామి,గాజురవేణి నరసయ్య,గాజరవేణి మల్లయ్య, తాళ్ల చంద్రమౌళి,బోడిగా సంజీవ్, గొల్లపల్లి శ్రీనివాస్,బత్తుల జయపాల్,బొడిగ చంద్రమౌళి, బొడిగ కరుణాకర్,బొడిగ శ్రీకాంత్, రావిశెట్టి రఘుపతి,రాయిశెట్టి ఐలయ్య, రాయచోటి కొమురయ్య, దయ్యాల ఉదయ,పుట్ట కనకయ్య,మెడవేని కొముర య్య, భాషవేణి కొమురయ్య,గుర్రం మల్లయ్య,చెడమాకి తిరుపతి, మారెళ్ళ ఐలయ్య,మెడవేని సదానందం,శతుకు రవీందర్,వేముల చంద్రమౌళి, సుతుకు లక్ష్మీకాంత్,బొడిగ తిరుపతి,బొడిగ రమేష్,గంగిశెట్టి రాజయ్య,నార్ల శ్రీనివాస్, బూర్తుల తిరుపతి, రాయశెట్టి వనరాజు, కొండి తిరుపతిలు, గ్రామస్తులు మంత్రికి పలు సమస్యలపై విన్నవించినట్లు తెలిపారు. ఇట్టి సమస్యలపైన మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వెంకటేశ్వర్లపల్లి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడడం మన అందరి బాధ్యత

## - పోలీసుల రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం మన అందరి బాధ్యత అని దానికోసం ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు సిబ్బందితో పాటు స్థానిక యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 50 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా, నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పోలీస్ అదికారులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ ఎస్పీ భీం రావ్, డిఎస్పీ రఘు చంథర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ , ఆర్.ఐ వేణు , ఎస్.ఐ లు, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, టీవీ సూర్యం, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులకు నోటి దుర్సు ఎక్కువ

## - బలహీన వర్గాల నాయకుణ్ణి విమర్శిస్తే సహించేది లేదు - మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏం మాట్లాడాలో అతనికే తెలియడం లేదు. మంచితనము మానవత్వంను, అభివృద్ధిని చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక పదవి పోయిన భ్రమలో హుస్నాబాద్ శాసనసభ్యులు ను రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, బలహీన వర్గాల నాయకుణ్ణి విమర్శిస్తే చూస్తూ సహించబోమని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తీవ్రంగా హెచ్చరించారు. పది సంవత్సరాలు టీఆర్ఎస్ ప్రభుత్వము అధికారంలో ఉండి ఏడు లక్షల కోట్ల అప్పు తప్ప తెలంగాణ రాష్ట్రానికి ఏం ఒరగబెట్టింది లేదని , అప్పుచేసి వాళ్లు కుప్పలు సంపాదించుకున్నారు తప్ప ప్రజలకు ఏం చేయలేదని మండల కేంద్రములో గీకురు రవీందర్,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డిలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్ రెండుసార్లు శాసనసభ్యులుగా గెలిచి అధికారంలో ఉండి కూడా గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం ఆయన నిర్లక్షానికి నిదర్శనమన్నారు. 2014, 2018 లలో ఎన్నికల ప్రచారంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తానే స్వయంగా కుర్చీ వేసుకుని ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారు. ఇచ్చిన హామీని నెరవేర్చకుండా ప్రాజెక్టుకు ఉన్న ఆటంకాలను తొలగించకుండా పదేళ్లు తాత్సరం చేశారని విమర్శించారు. 2007లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో 1.43 టీఎంసీలతో శంకుస్థాపన చేసి, 2015లో మాజీ ముఖ్యమంత్రి 8.23 టీఎంసీల సామర్థ్యానికి పెంచుతూ రీడిజైన్ చేశారన్నారు. రీడిజైన్ అనంతరం పర్యావరణ అనుమతులు తీసుకోని పనులు పూర్తి చెయ్యాలని కనీస పరిజ్ఞానం బి ఆర్ ఎస్ నాయకునికి లేకపోవడం శోచనీయం. రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తి చేశామని చెప్పుకునే మాజీ శాసనసభ్యులకు భూ నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించి, మేజర్టైన 110 మంది నష్టపరిహారం మరియు 1000 కుటుంబాలకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడంతో వారు పర్యావరణ ట్రిబ్యులను ఆశ్రయించిన సంగతి తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. మే 10, 2022 భూ నిర్వాసితులను పోలీసు బాలగాలతో కొట్టించి బలవంతంగా ఖాళీ చేయించారు. పరిహారం కోసం ధర్నా చేస్తున్న రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టించిన సంగతి మర్చిపోయారా. ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు తొలగించి, నష్టపరిహారం ఇప్పించి పనులు పూర్తి చేయించే బాధ్యత మీకు లేదా? అధికారంలో ఉండి, అలసత్యం ప్రదర్శించి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకపోవడానికి మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ బాధ్యత వహించాలన్నారు. కాలువల కింద భూసేకరణ చేయకుండా, కాల్వలు తవ్వకుండానే పనులు అడ్డుకుంటున్నారని అధికార పార్టీ నాయకులతో ధర్నాలు చేయించడం సిగ్గుచేటైన విషయం. ఈ పత్రిక సమావేశంలో పూల లచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, వంగ కనుకయ్య, అందెబోయిన సంపత్ సందె బోయినరాజు, ఎన్నో సంపత్, తాళ్ల పెల్లి సంపత్,బెజ్జంకి అంజయ్య, దులిమిట్ట నరసింహారెడ్డి, గుజ్జుల రాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## -గోదావరిఖని టూటౌన్ సీ.ఐ నక్క ప్రసాద్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు బానిసయై ఉజ్వల భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలని గోదావరిఖని సీఐ నక్క ప్రసాద్ రావు కోరారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి గ్రామంలో మంగళవారం కమాన్ పూర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన గోదావరిఖని టూ టౌన్ సీ. ఐ నక్క ప్రసాద్ రావు మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవాలన్నారు. గ్రామాల్లోని వార్డులల్లో స్వచ్చాందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని సూచించారు. సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బ్యాంక్ మేనేజర్లు గా చెప్పుకుంటూ ఫోన్ చేస్తూ మీ బ్యాంక్ వివరాలు అడిగితే చెప్పవద్దని, అలాగే వివిధ పద్ధతుల్లో బ్లాక్ మెయిల్ చేసే విధంగా సైబర్ నేరగాళ్లు వ్యవహరిస్తున్నారని ప్రతి ఒక్క సెల్ వినియోగదారుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలతో ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. వాహనాలకు ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోయినా సీజ్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో వేకువ జామున ముల్కలపల్లి గ్రామంలో పోలీసులు ఇంటింటిని సోదా చేశారు. ఇందులో భాగంగా ధ్రువ పత్రాలు సరిగా లేని ద్విచక్ర వాహనాలు - 40, ఆటోలు - 2 పోలీసులు సీజ్ చేశారు. ధ్రువ పత్రాలు చూపించి తీసుకెళ్లాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరి ఖని వన్ టౌన్ సీ. ఐ తో పాటు కమాన్ పూర్ ఎస్. ఐ కొట్టె ప్రసాద్, మరో ముగ్గురు ఎస్. ఐ లు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, తొమ్మిది మంది పోలీసులు, ఏడుగురు స్పెషల్ పార్టీ సభ్యులు ఉన్నారు.

# యోగ పతక విజేతకు ఘన స్వాగతం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయస్థాయి సబ్ జూనియర్ యోగా పోటీలో తొలిసారిగా స్వర్ణ పతకం సాధించి రికార్డు సృష్టించిన పురాణం దీపక్ కు, కోచ్ రామకృష్ణకు ఘన స్వాగతం లభించింది. ఈనెల 24 నుండి 27 వరకు హిమాచల్ ప్రదేశ్ లోని ఉనాలో జరిగిన జాతీయస్థాయి యోగాసనా పోటీలో కరీంనగర్ చెందిన దీపక్ పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. మంగళవారం సాయంత్రం వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరిన దీపక్ ను తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి పూలమాలతో స్వాగతం పలికి అభినందించారు. వరంగల్ నుండి ప్రత్యేక వాహనంలో వచ్చిన దీపక్ కు కరీంనగర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలంగాణ, కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో పలు క్రీడా సంఘాల బాధ్యులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున చేరి హర్షధ్వానాల మధ్య ఘన స్వాగతం పలికారు. త్రివర్ణ పతాకాలు చేతబూని, టపాసులు పేలుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరికి సాధ్యం కాని స్వర్ణ పతకాన్ని జాతీయ స్థాయిలో దీపక్ సాధించి తెలంగాణతోపాటు కరీంనగర్ కీర్తిని ఇనుమడింప జేశాడని కొనియాడారు. రాష్ట్ర క్రీడారంగానికి ఇది శుభపరిణామని, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో సైతం స్వర్ణ పతకం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దీపక్ ను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధించాలన్నారు. దీపక్ తోపాటు ప్రతిభగల యోగా క్రీడాకారులను ప్రోత్సాహించడంలో జిల్లా, రాష్ట్ర యోగా అసోసియేషన్లు ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ తెలంగాణ యోగ అసోసియేషన్ కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి మానకొం డూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జగన్నాథం జిల్లా యోగా అసోసియే షన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ గుంజపడుగు హరిప్రసాద్ పొన్ను అనిల్ గౌడ్ గుట్ట మహేష్ చైతన్య రేణిగుంట బాబు కోచులు రామకృష్ణ కిష్టయ్య అశోక్ ప్రసాద్ పవన్ కిరణ్ గౌతమ్ వికాస్ సాయి వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు